జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :156 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 19 బుధవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

టారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## అబద్ధాలు చెప్పడంలో జగన్‌కు డాక్టరేట్

### టిడిపి కార్యాలయంపై దాడి చేసి అబద్ధాలా?

### కౌంటర్ అటాక్ చేస్తూ ఎక్స్ వేదికగా లోకేశ్ పోస్ట్



**అమరావతి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ అబద్ధాలు చెప్పడంలో పిహెచ్‌డి చేసినట్లు ఉన్నారని మంత్రి నారా లోకేష్ ఎదురుదాడితో వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలకు కూడా ఓ హద్దు ఉందని ఎక్స్ వేదికగా ఖండించారు.

విజయ వాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీని పరామర్శించిన తర్వాత జగన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం, టీడీపీపై విమర్శలు చేశారు.. వంశీపై తప్పుడు కేసులు పెట్టారని జగన్ వ్యాఖ్యానించారు.. ఇక, జగన్ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా.. స్పందించారు నారా లోకేష్.. జగన్ వ్యాఖ్యలు.. గతంలో గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి దృశ్యాలను కలిపి వీడియో షేర్ చేసిన లోకేష్.. 'నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం మీకేమైనా ఉందా జగన్ రెడ్డి గారు' అంటూ ఎద్దేవా చేశారు.. పచ్చి అబద్ధాలను కాన్ఫిడెంట్ గా చెప్పడంలో మీరు పీహెచ్‌డీ చేసినట్టు ఉన్నారు అంటూ దుయ్యబట్టారు.. మీరు ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారు అనే భ్రమలోంచి ఇకనైనా బయటకు రండి అని సూచించారు.. 100 మందికిపైగా వైసీపీ రౌడీలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేయడం కోట్లాది ప్రజలు కళ్లారా చూశారని గుర్తుచేశారు.. కక్ష సాధింపు, కుట్రలు, కుతంత్రాలు మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. అధికారం ఉన్నప్పుడు యథేచ్ఛగా చట్టాలను తుంగలో తొక్కి ఇప్పుడు ప్రజాస్వామ్యం, పద్ధతులు అంటూ మీరు లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది అంటూ మండిపడ్డారు మంత్రి నారా లోకేష్..



## తునిలో వైకాపా, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ

**కాకినాడ:** కాకినాడ జిల్లా తుని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో అక్కడికి చేరుకున్న వైకాపా కౌన్సిలర్లను తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరువర్గాలు మళ్లీ గొడవకు దారితీసింది. దీంతో వారు వెనుదిరిగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంటికి వెళ్లారు. మరోవైపు 'చలో తుని'కి దాడిశెట్టి రాజా పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి అనుమతి లేదని హెచ్చరించారు. తుని మున్సిపాలిటీ పరిధిలో సెక్షన్ 163 (2) అమలు చేస్తున్నారు. సభలు, సమావేశాలు, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. ఈ నేపథ్యంలో అనుచరులతో కారులో తుని వెళ్తున్న వైకాపా నేత ముద్రగడ పద్మనాభరెడ్డి, మాజీ ఎంపీ వంగా గీతను పోలీసులు అడ్డుకుని వెనక్కి పంపారు. సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సోమవారం కోరం లేకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన నేపథ్యంలో నేడు మరోసారి నిర్వహించనున్నారు. ఇప్పటికే జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అక్కడికి చేరుకున్నారు. తెదేపా శ్రేణులు భారీగా తరలి రావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. వైకాపా కౌన్సిలర్లను మాజీ మంత్రి దాడిశెట్టి రాజా కిడ్నాప్ చేశారని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు.

# ఆక్వాలో టెక్నాలజీ జోడిస్తే మంచి ఫలితాలు



### రాష్ట్ర ఆర్థికపరిపుష్టికి ఆక్వా గ్రోత్ ఇంజిన

### ఆక్వాలోనూ ప్రకృతి సేద్యం సాధించాలి

### ఆక్వాటెక్ ముగింపు ఉత్సవంలో సిఎం చంద్రబాబు

**అమరావతి:** టెక్నాలజీ వాడకంతో అక్వా రంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్దతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని.. ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని.. 2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా

ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని.. వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని.. అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సీఎం.. నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజుల పాటు విజయవాడలోని హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా.. టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. 'ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది.. మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014-19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జీవీఎ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా.. వాల్యుయేషన్?లో వాళ్లు ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు' అని సీఎం అన్నారు '1995లో నాడు ఐటీ అన్నాను.. నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలి. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఏఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటారు. వీటి సమాచారాన్ని ఏఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు. తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఏఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే



కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు.. ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందిస్తుంది' అని సీఎం అన్నారు. 'ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆక్వా, హార్టికల్చర్, పామాయిల్, కోకో పంటల సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రైతాంగం అర్థం చేసుకుని సాగులో మార్పులు చేయాలి. అలాగే డైరీ మీద కూడా ఎక్కువ మంది ఆధార పడుతున్నారు. సామాన్య ప్రజల ఎకనమిక్ యాక్టివిటీకి పశుసంపద ఉపయోగపడుతుంది. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. ఏ ఆహారం ఎక్కడ ఉత్పత్తి అయ్యింది.. దాని వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. తద్వారా ఆయా పంటలకు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి దానికి అనుగుణంగా ఇప్పటినుంచే పనిచేస్తే ఫలితాలు వస్తాయి' అని ముఖ్యమంత్రి అన్నారు.



## జైలులో ఉన్న వంశీని పరామర్శించిన వైఎస్ జగన్

**అమరావతి:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం విజయవాడ జైలు వద్దకు వెళ్లారు. రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో సాక్షులను బెదిరించారన్న కేసులో వంశీ అరెస్ట్ అయి జైలులో ఉన్న విషయం తెలిసిందే. జైలులో వంశీని జగన్ పరామర్శించారు. జగన్‌తో పాటు వంశీని కలిసిన వారిలో తలశిల రఘురాం, వంశీ సతీమణి పంకజశ్రీ ఉన్నారు. అయితే మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్నినానికి విజయవాడ జిల్లా జైలలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ములాఖత్‌లో వంశీని పరామర్శించేందుకు జగన్‌తో కలిసి కొడాలి నాని, పేర్ని నాని పేర్లు ఇచ్చారు వైసీపీ నేతలు. అయితే వీరిద్దరు వంశీని పరామర్శించేందుకు అనుమతి నిరాకరించారు. భద్రతా కారణాలతో పేర్ని నాని, కొడాలి నానికి అనుమతి ఇవ్వలేమన్న జైల్ అధికారులు స్పష్టం చేశారు. జగన్‌తో పాటు వంశీని కలిసేందుకు సింహాద్రి రమేష్‌ను మాత్రమే జైల్లోకి వెళ్లేందుకు అనుమతించారు పోలీసులు. వంశీని పరామర్శించేందుకు జగన్ జిల్లా జైలుకు వచ్చిన నేపథ్యంలో ఆ మార్గంలో ఎవరూ రాకుండా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అనప్పటికీ వైసీపీ కార్యకర్తలు మాత్రం బారికేడ్లను తోసుకుని మరీ జైలు గేటు వద్దకు చేరుకున్నారు.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు




### ఎపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది

### నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలోమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్:** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణ మే జోక్యం చేసుకోవా లని నీటిపారు దలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలా లను అక్రమంగా తరలిస్తోం దని, కేంద్రం అడ్డుకోవాల న్నారు. జయపు రలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్, సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



## కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

### ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా

### రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

### 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు

### ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు

### ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు

రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానపరిచేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. మీరు బ్యాగులతో దొరికారని అందరూ మీ లాగానే బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తారని సెటిల్‌మెంట్లు, దందాలు చేస్తూ బతుకుతున్నారని అనుకోవడం తప్పు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన దేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముకలు అని కేటీఆర్ పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్స్ అంటే.. కార్యాచరణ రూపొందించడంలో నిష్ణాతులు.. కానీ ఏసీలో ఉండి యాక్షన్ చేసే వారు కాదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అవమానించేలా మాట్లాడారు. ఆ మాటలు అమర్యాదగా ఉన్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అధికార వ్యవస్థ ప్రతిష్టను నాశనం చేసేందుకు సీఎం రేవంత్ నిరంతరం చేస్తున్న ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

2లో..

## సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

### ఎక్కడో ఉండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి

### సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు

### సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ

### ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు

### 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

2లో..



# సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం




**హైదరాబాద్:** నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్ముని తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఏక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా.

ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది.మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను

ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది.సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు.14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

# కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు



**రంగారెడ్డి:**పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విభజన సమస్యల పరిష్కారానికి ఇదే సమయం

**రాజమండ్రి:** ఏపీకి పవన్ కల్యాణ్ ఆశాజ్యోతిగా కనిపిస్తున్నారని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఉండవల్లి.. . ఇప్పుడు రాష్ట్ర అవసరాలు, విభజన హామీలు సాధించుకోవడానికి మంచి అవకాశాలు ఉన్నాయి.. మన రాష్ట్రం మీద ఆధారపడి కేంద్రం వుంది. ఇదే అదును.. ఇప్పుడే డిమాండ్స్ సాధించుకోవాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం అయితే లా ప్రకారం వెళ్తుందనే నమ్మకం నాకుంది.. కానీ, విభజన సమయంలో కాంగ్రెస్ తప్పు చేసిందన్నారు.. ఇక, మంచి ఐడియల్ సమయం ఇది.. చంద్రబాబు టాక్టిస్ ఏ వ్యక్తికి ఎవ్వరికీ ఉండరు.. ముక్కుసూటిగా వెళ్లే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయన తలచుకుంటే విభజన సమస్యలు పరిష్కారం అవుతాదనే నమ్మకం నాకుంది.. దీనిపై పవన్ కు లేఖ కూడా రాశాను అని వెల్లడించారు.. విభజన హామీలో 75 వేల 50 కోట్లు రాష్ట్రానికి రావాలి.. దీనిపై పార్లమెంటులో ప్రస్తావించమని కోరాను అన్నారు ఉండవల్లి.. కేంద్రంతో పవన్ కల్యాణ్ మాట్లాడితే పరిష్కారం వుంటుందన్న ఆయన.. పవన్ కల్యాణ్ సాధిస్తారనే నమ్మకం ఉంది.. ఇందులో సాధించడానికి లోక్‌సభకు నోటీసు ఇవ్వాలి.. నోటీసు ఎలా ఇవ్వాలో కూడా లేఖలో పేర్కొన్నాను.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దీనిపై చర్చించడానికి సిద్ధం అని చాలా సార్లు చెప్పారు .. రాష్ట్ర ప్రభుత్వం తరపున పార్లమెంటులో చర్చించే నిర్ణయం తీసుకోవాలి.. విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదం చేసిన రోజు ఇదే.. 1 లక్ష 42 వేల 600 కోట్లు ఇంకా పంచలేదు. 42 శాతం వాటా తెలంగాణకు వెళ్తుందన్నారు.. ప్రభుత్వ రంగ సంస్థలు విభజించ లేదు.. ఎందుకో ఆశ పవన్ కల్యాణ్ మీద వుంది.. గతంలో విభజన హామీలు పై పవన్ ఫాక్ట్గ÷రైడింగ్ కమిటీలో 2 గంటలు చర్చించాం.. పవన్ స్పందిస్తే దీని మీద సుప్రీం కోర్టు లో వున్న విభజన కేసులకు తాను తిరగడం తగ్గుతుందన్నారు.. ఇక, తాను పవన్ కల్యాణ్ గురించే మీడియా సమావేశం ఏర్పాటు చేశానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్..

## రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు



**హైదరాబాద్:** మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా.. జీహెచ్ఎంసీ రంజాన్ నెలలో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెప్పారు. అలాగే.. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్, రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని డిపా÷-టం÷-మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ తెలిపారు. మసీదులు, ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ ఏర్పాటు, తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు.. మసీదులకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మసీదుల వద్ద ఈద్గాల వద్ద విద్యుత్ ఎమ్జ్గ÷న్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మసీదుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్ల కోసం బారికేట్లు ఏర్పాటు చేయడానికి ఆర్‌అండ్‌బీ విభాగం సిద్ధంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. రంజాన్ నెల నేపథ్యంలో ప్రజలకు పాల ఇబ్బందులు లేకుండా ఉండడానికి అవసరాలకు తగిన పాలను సరఫరా చేస్తామని డైరీ అధికారులు తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జేఏడీ అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలిపారు. రంజాన్ పండగ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. రంజాన్ పండుగ దృష్ట్యా ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. పండగ రోజు ట్రాఫిక్ మళ్లింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పండగ దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వైద్య అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని.. ఈద్గాలు, మసీదుల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని.. నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు పండగ నిర్వహించుకోవడానికి సమయానికి రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# నివురుగప్పిన అవినీతి నిప్పు !

మంత్రులు కమిషన్లు లేనిదే పనిచేయడం లేదన్న బిజెపి ఆరోపణలు..ఇప్పుడు కాంగ్రెస్ పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. ప్రతి పనికి 10 నుంచి 15 శాతం కమిషన్ ముట్టచెప్పుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని అంటున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ఈటెల రాజేందర్ తదితరులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇది నిజమా అని ఆలోచించే సమయం ఆసన్నమయ్యింది. కెసిఆర్ ప్రభుత్వ అవినీతి గురించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం కూడా నిధుల కోసం తెలంగాణపై ఆధారపడుతోందన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను సంతృప్తి పరిచేందుకు ఇక్కడ కమిషన్ల కక్కుర్తి మొదలయ్యిందన్న ఆరోపణలు నిజంగానే బాధ కలిగించేవిగా ఉన్నాయి. ఓ రకంగా విపక్ష బిఆర్ఎస్‌కు ఇది అందివచ్చిన అస్త్రం. ఏమాత్రం సమాచారం దొరికినా పట్టుకుని ఏకిపారేసేందుకు వారు సిద్దంగా ఉన్నారు. ఇకపోతే బిల్లులు మంజూరుకు ఓ మంత్రి భార్య నేరుగా కమిషన్లు డిమాండ్ చేస్తోందని కూడా అక్కడా ఇక్కడా గ్రామాల్లో కూడా జనం చర్చించు కుంటున్నారు. బిఆర్ఎస్ అవినీతిపై పోరాడుతున్న కాంగ్రెస్ తానే ఈ బురదలో కూరుకుంటే ఇక చేసేదేమీ లేదు. అలాగే కేంద్రానికి కప్పం కట్టేందుకు అవినీతి కూపంలో దిగితే ప్రజలు గమనిస్తూనే ఉంటారు. బిఆర్ఎస్ ఇలా చేసే మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌ను అవినీతి పార్టీగా ముద్రవేసి పాలన చేస్తున్న కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని సామెత ఉంది. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారని ఇంతకాలం బిఆర్ఎస్ ను విమర్శించి, మనం కూడా అదే ఊబిలో దిగితే కాంగ్రెస్ పార్టీని కూడా ప్రజలు నమ్మరు. ఇంతకాలం బిఆర్ఎస్ పదేళ్ల పాపాల గురించి మాట్లాడారు. ఇప్పుడిక కాంగ్రెస్ అవినీతి గురించి చర్చ మొదలయితే ఆ పార్టీని కాపాడడం కష్టమే. ఎందుకంటే మంత్రులపై సిఎం రేవంత్‌కు పట్టు లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిప్పులేనిదే పొగరాదు. బిజెపి చేసిన ఆరోపణలను రేపు బిఆర్ఎస్ చేస్తుంది. అలాగని కాంగ్రెస్ మడిగట్టుకుని కూర్చున్న పార్టీ కాదు. అవినీతిలో ఆరితేరిన చేయి దానిది. ఇంతకాలం తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పడం లేదని ప్రజలు బిఆర్ఎస్‌ను నిందిస్తున్నారు. వారి పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పాలని, ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పారని అడుగుతూ వచ్చారు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలని అన్నారు నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా ఎంతోకాలం నమ్మించలేరు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగాల్సిందే. రేవంత్ అయినా, రాహుల్ అయినా అవినీతి వ్యయహారంఆలపై చర్చ చేయాల్సిందే. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదస్ మున్సీ కూడా వాటాల కోసం డిమాండ్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవన్నీ ఆరోపణలే కావచ్చు. కానీ నిజం బయటపడితే భగ్గున మండుతుంది. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా రచ్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ

తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే బిఆర్ఎస్ పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం కూడా ఆ పార్టీని దెబ్బతీసింది. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం చూస్తున్నాం. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నా లేకున్నా రచ్చ చేసేందుకు బిజెపికి తోడు బిఆర్ఎస్ కూడా ముందుకు రావడం ఖాయం. ఇప్పటికే కాంగ్రెస్ పాలనా వైఫల్యాల ఆధారంగా కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. బిసి కులగణన,రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. దీనిపైనా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కాంగ్రెస్ అవినీతి వ్యవహారం అంటూ బిజెపి నేతలు విమర్శలు చేయడం సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపించినంత మాత్రాన ఆరోపణల తీవ్రతను తగ్గించలేం. ఈ క్రమంలో తెలంగాణలో తమపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా మంత్రులు జాగ్రత్తగా ఉండాలి. ప్రజా సమసయలపై శ్రద్ద పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ ఇప్పటికే అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని కెటిఆర్ గతంలోనే హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చూపగలవు. అందుకు రాజకీయ నేతలు సిద్దమా కాదా అన్నది చెప్పాలి.

# అమెరికా ఫస్ట్ విధానంతో ..పట్టు బిగించే యత్నం

**వాషింగ్టన్:**రెండోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సాధించాలన్న పట్టుదల కనిపిస్తోంది. అక్రమ వలసదారులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయడం, సుంకాలు పెంచడం, వివిధ దేశాల్లో జోక్యం చేసుకోవడం వంటివన్నీ ఆయన దూకుడు వ్యవహారాన్ని కనబరుస్తున్నారు. వీసా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని చూస్తున్నాడు. తమగడ్డపై పిల్లను కంటే అమెరికా పౌరసత్వం రాకుండా ఆదేశాలు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు. మాటల్లో, చేతల్లో తన లక్ష్యం ఆధిపత్యం అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడా కూడా అయన రాజీ ధోరణి వ్యక్తం చేయడం లేదు. సుంకాల తగ్గింపు కుదరదని మోడీకి మొహం మీదే చెప్పేశాడు. తన దేశ హితమే ముందు అన్న విధంగా అమెరికా ఫస్ట్ సిద్దాంతాన్ని ప్రకటించుకున్నాడు.

అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు వాణిజ్యం మీద దృష్టి సారించినట్లుగా కనిపిస్తున్నది. ప్రధానంగా సుంకాల మీద దృష్టి కేంద్రీకరించాడు. ఒకవైపు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపాలని కోరుతూనే, గాజాపై కబ్జాకు ఉపక్రమించే పరిస్థితి చూస్తున్నాం. దశాబ్దాలుగా భారతదేశంలో ఇతర దేశాల జోక్యం అంగీకరించని ఇండియాకు చైనాతో ఉన్న వివాదం పరిష్కరిస్తామని కూడా పేర్కొన్నాడు. గతంలో ఒబామా కాలంలో ఇదే విషయం ప్రస్తావనకు వస్తే, అప్పటి పీఎం మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించారు. ఏ దేశంతోనైనా నేరుగా చర్చించి తన సమస్యను తాను పరిష్కరించుకునే సత్తా ఇండియాకు ఉందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'గాజా' మీద ఇజ్రాయెల్ యుద్దాన్ని అక్కడి ప్రధాని నెతన్యాహును ఒప్పించి ఆపించానని చెప్పాడు. షరతుల ప్రకారం హమాస్ వద్ద, అటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఇరుపక్షాల ఖైదీలను విడతలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజా మీద యాజమాన్య హక్కు తనకు ఉంటుందని అక్కడ సముద్రపు ఒడ్డున రిసార్టులు, ఇతర ఏర్పాట్లు చేస్తామని, అందుకు గాజాను ఖాళీ చేయాలని ట్రంప్ తెలిపాడు. ట్రంప్ ప్రకటన నెతన్యాహుకు ఆమోదమే. ఎందుకంటే గాజా నుంచి జనాన్ని ఖాళీ చేయించడమే ఆయన లక్ష్యం. ఇక్కడ వీరిద్దరి ఉద్దేశం ఒక్కటే అని తేలిపోయింది. క్రమంలో హమాస్ తమ వద్ద ఉన్న, అఖరి ఆయుధమైన ఖైదీల విడుదల విషయంలో కొంత ఆలస్యం చేయడమేకాక యుద్ధం, దాడులు మళ్ళీ గాజా ఖాళీ చేయించే విషయంలో నెతన్యాహు, ట్రంప్ కలిసి దాడి చేసే అవకాశం ఉందని అప్రమత్తం అవుతున్నట్టు కనిపిస్తోంది. మరోవైపు తాము గాజా విడిచి ఎటు పోతామని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి 15న హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ వార్నింగ్ జారీ చేశాడు. దీంతో మళ్ళీ గాజా మీద దాడి తప్పదా అనే పరిస్థితి నెలకొన్నది.కొన్నిచోట్ల దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాజాలో పాలస్తీనీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 92 శాతం గృహాలు, 70 శాతం పెద్ద భవనాలు, ఆసుపత్రులు నేలమట్టం అయ్యాయి. నిరాశ్రయులు ఉండడానికి షెల్టర్ లేదు. గాజా పునర్‌నిర్మాణానికి పదిహేను ఏండ్లకు పైగా పడుతుంది. అయితే, యుద్ధం, బాంబుల వల్ల భూమి పనికి రాకుండా అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో గాజాను కబ్జా చేసే పనిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నాడు. అయితే, తాజాగా ట్రంప్ మాటలను చైనా ఖండిస్తూ ముమ్మాటికీ గాజా పాలస్తీనా ప్రజలదే అని పేర్కొంది. ట్రంప్ ఆలోచన ప్రపంచ దేశాలలోని మెజారిటీ ప్రజలు విమర్శిస్తున్నారు. మొత్తానికి ట్రంప్ వ్యవహారం ప్రపంచంపైన ఆధిపత్యం సాధించే దిశగా కొనసాగుతోంది. వాణిజ్యంలోనూ అమెరికా నవంబర్ వన్?గా రాణించాలని తహతహలాడుతు న్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు ఏం చేస్తాయో వేచిచూడాలి.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టండి:మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



జీహెచ్ ఎంసీ పోలీస్ వాటర్ వర్క్స్ ఎలక్ట్రిసిటీ ఆర్ అండ్ బి ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి
శాంతి భద్రతల విషయంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి.
రంజాన్ ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్
మార్చ్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా. బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరవ ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాల్ లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
సమావేశంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యల పై దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ రంజాన్ నెల లో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు ఈద్గా ల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్ ల ఏర్పాటు చేస్తామని జీహెచ్ ఎంసీ కమిషనర్ తెలిపారు. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్, రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మసీదు ల వద్ద ప్లాస్టిక్ కవర్ ల పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని డిపార్ట్మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని తెలిపారు.
వాటర్ వర్క్ మసీదులు ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ లో ఏర్పాటు, తాగునీటి అవసరాల దృశ్య ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు. మసీద్ లకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృశ్య విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మసీదుల వద్ద ఈద్గల వద్ద విద్యుత్ ఎమర్జెన్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మసీదుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్ ల కోసం బారికేట్లు ఏర్పాటు చేయడానికి ఆర్ అండ్ బి విభాగం సిద్ధంగా ఉందని అధికారులు వెల్లడించారు. రంజాన్ నెల నేపథ్యంలో ప్రజలకు పాల ఇబ్బందులు లేకుండా ఉండడానికి అవసరాలకు తగిన పాలను సరఫరా చేస్తామని డైరీ అధికారులు తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జెఏడి అధికారులు తెలిపారు.
రంజాన్ పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. రంజాన్ పండుగ దృశ్యం ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. పండగ రోజు ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వైద్య అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈద్గాలు మసీదుల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు పండగ నిర్వహించుకోవడానికి సమయానికి రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.
సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తౌసిఫ్ ఇక్బాల్, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఫహీం ఖురేషి మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్, తెలంగాణ వక్ఫ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియబని, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెతుల్లా కొత్వాల్, మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి వివిధ అధికారులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం**
**బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు**
**కూటమి నేతలు మంచూరు సూర్యనారాయణ రెడ్డి**
**బోవిల్ల నందగోపాల్ రెడ్డి గుర్రంపాటి వెంగళరెడ్డి బిజీ వేముల రామచంద్రా రెడ్డి**

బద్వేలు ఉదయం ప్రతినిధి

నేటికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 9 నెలలు కావస్తున్న శుభ సందర్భంగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజాగలం నందు చెప్పిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే లాండ్ టైటిల్ యాక్ట రద్దు -పై సంతకం చేసినారు నేడు అసెంబ్లీ లో హైకోర్టు బెంచి ఏర్పాటు చేయుటక న్యాయ శాఖ మంత్రి వర్యులు ఫరూక్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టగా మన ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు చొరవతో శాసన సభ్యుల అంగీకారంతో మరీ ముఖ్యముగా రాయలసీమ కొనసీమ సభ్యుల అంగీకారంతో కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటుకు శాసనసభ ఆమోదంపట్ల బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి హర్షం ప్రకటించారు . నాటి శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారము కర్నూలు నందు రాజదాని గాని హైకోర్టు గాని ఏర్పాటు చేయుటకు తీర్మానం అయినది కాని కర్నూలు నందు రాజ దాని ఏర్పాటు చేసినను అది మూనాళ్ళ ముచ్చటగా ఆంధ్ర ప్రదేశ్ విప్పటు చేసుకున్న మనం హైకోర్టును హైదరాబాదుకు తేరలలించటమైనది ఆనాటి నుంచి ఈ నాటి వరకు రాయల సీమలో హైకోర్టు ఏర్పాటు చేయుటకు న్యాయ్యవాదులు అనేక పోరాటాలు చేయడమైనది. గత ప్రభుత్యం కర్నూలులో హైకోర్టు రాజదానిగా. ఏర్పాటు చేస్తామని చెప్పి వారి రాజకీయ స్వలాబం చూసుకున్నారు హైకోర్టు ఒకే చోట ఉండడం ఉత్తమము అని ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులో ఉంచి త్వర తగతిన న్యాయం పొందుటకు నేడు కూటమి ప్రభుత్వం నారా చంద్ర బాబు నాయకత్వం తో మన రాయలసీమ వాసుల కలను నెరవేరుస్తూ ఈనాడు కర్నూలు నందు హైకోర్టు బెంచి ఏర్పాటు చేయట అభినందనీయ విషయం అని ప్రభుతం ఏర్పాటు అయినప్పట్టనండి రాష్ట అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నట్లు మంచూరు సూర్యనారాయణ రెడ్డి నంద గోపాల్ రెడ్డి వెంగళరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు

## కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేద్దాం జిల్లా అధికారుల సమీక్ష సమావేశం

నరసరావుపేట, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 18



:పల్నాడు జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి కోటప్పకొండ తిరునాళ్లను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.
కలెక్టరేట్ లో కోటప్పకొండ తిరునాళ్లపై అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్.అండ్. బి అధికారి రాజా నాయక్ మాట్లాడుతూ, 21 నుంచి తిరునాళ్లలో బారికేడ్లు నిర్మిస్తామని, రహదారులు విస్తరణ, పెండింగ్ రిపేర్ పనులు వంటివి పూర్తి చేశామన్నారు. మరో మూడు రోజుల్లో అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు, గ్రావెల్ ప్యాచ్ వర్కులు, జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు. డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ, కొండ దిగువ నుంచి పై వరకూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని,108 వాహనాలు, క్యూలైన్ల వద్ద, మెట్ల మార్గంలో, కొండపైన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు. నడవలేని వారి కోసం స్ట్రెక్చర్లు, వీల్ చైర్లు, సీపీఆర్ కిట్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ట్రాన్స్ పోర్ట్ అధికారులు 8 ప్రోక్లైన్లను ఏర్పాటు చేశామన్నారు. కోటప్ప కొండ తిరునాళ్ళకు ట్రాక్టర్ పై వచ్చే భక్తులు పరిమిత సంఖ్యలో వచ్చేలా పలుచోట్ల తనిఖీలు ఏర్పాటు చేశామని, ప్రజలకు ముందస్తుగానే సమాచారం అందించామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు 550 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, కొండ దిగువ నుంచి 85 బస్సులు పైకి నడుపుతున్నట్లు తెలిపారు. అదనపు వాహన డ్రైవర్లు, మెకానికులు, భారీగా ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్. డబ్ల్యు,ఎస్) అధికారులు 5 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు 6 చోట్ల,11 టీములను ఏర్పాటు చేశామన్నారు, 130 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలూ నీటి సరఫరా అందించేందుకు క్లోరినేటెడ్ ట్యాంకులను 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేశామని, నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. హై టెన్షన్ విద్యుత్ లైన్లను ప్రభలకు ఆటంకం లేకుండా చేశామని, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డి.పి.ఓ మాట్లాడుతూ, కొండ పరిసర ప్రాంతాన్ని పది జోన్లుగా విభజించి 1300 మంది స్వీపర్లతో పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. పౌరాణిక, సాంఘిక నాటకాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకొని, అధికారు లందరితో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు సూచించారు. జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో తిరుణాళ్ళ నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కోటప్పకొండను సందర్శించి పనులను పరిశీలించారు.

## జిల్లా కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం

ఉదయం న్యూస్ వనపర్తి.

2 కోట్ల రూపాయలతో శిక్షణ కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ సహకారం అందించనున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలిఈ శిక్షణ కేంద్రం మంజూరి కోసం కృషిచేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురావి కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. గ్రామీణ ప్రాంతాల్లోని యువత స్వయం ఉపాధిలో స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ఈ నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిస్థాయిలో సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారుఈ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ కేంద్రంలో అందించే ప్రత్యేక శిక్షణతో యువకులకు వివిధ సంస్థలలో ఉపాధి కల్పన లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారుఈ శిక్షణ కేంద్రం వనపర్తి లో ఏర్పాటు అయ్యేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జ మినిస్టర్ దామోదర రాజనర్సింహ కి, జిల్లా మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కి, ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాచవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మాచవరం, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 18




: పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం గ్రామంలో రైతు సేవ కేంద్ర పరిధిలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ వివిధ పంటల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా కే. రామమ్మ మాట్లాడుతూ, మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కార్యక్రమం జరుగుతుంది అని అన్నారు. కాబట్టి పొలం ఉన్న ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని
తెలియజేశారు. కందులు అమ్ముకునే వారు కూడా రైతు సేవ కేంద్రాల్లో ఆధార్ కార్డుతో తమ పేరు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు యం.కరుణకుమారి, యం.నరసయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## భూ వివాదాలను చాకచక్యంగా పరిష్కరించాలి

రాయచోటి, ఫిబ్రవరి 18: (ఉదయం ప్రతినిధి)



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా మరియు రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై నిర్లక్ష్యం వీడి. త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సుండుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సుల్లోప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించగా... మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 506 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ దైవాదీనం కలెక్టరుకు వివరించారు. గ్రామాలలో అంశాల వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంలో శ్రద్ధ చూపకుండా ప్రగతిలో వెనకబడిన తిమ్మసముద్రం, జి రెడ్డిగారిపల్లి, ముదుంపల్లి, బాగంపల్లి వీఆర్ఓ, వీఆర్ఏలకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. మూడు రోజులు లోపల ప్రగతి చూపకపోతే తప్పనిసరిగా శాఖా పరంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరు మాట్లాడుతూభూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం మన అందరి బాధ్యత. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్తే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.అనంతరం సుండుపల్లె-3 పరిధిలో యర్రగుట్ట ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. స్మశాన వాటికకు భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు అక్కడ 1.18 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్టు తాసిల్దార్ వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూగ్రామస్తుల సౌకర్యార్థం అదే ప్రాంతంలో స్మశాన వాటిక నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆ ప్రాంతంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కూడా తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లె తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రెవిన్యూ రికార్డులను పరిశీలించారు. పిజిఆర్ఎస్ ద్వారా మరియు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో ప్రజల నుండి వివిధ సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓలతో కలెక్టర్ సమీక్షించారు .

రెవిన్యూ అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ శ్రీధర్

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్..!

### ౧-జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆరోపణ

రాయచోటి, ఫిబ్రవరి 18: (ఉదయం ప్రతినిధి)




సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గానే ఫ్లాప్ అయ్యాయని ఉమ్మడి కడప జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం కడప కలెక్టరేట్ ఎదురుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి మాట్లాడుతూ
ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు పులివెందుల నియోజకవర్గ ఇన్ఛార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి,జమ్మలమడుగు ఇంచార్జి శివమోహన్రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్చార్జి జకరయ్య ,కమలాపురం ఇన్ చార్జి అశోక్ కుమార్ రెడ్డి,కడప నగర అద్యక్షులు అఫ్జల్ ఖాన్,ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్,పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,కమలబాషా తదితరులుకూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఎన్.డి. విజయ జ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్వర్యంలో థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు, 6 రోజులు. ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు.బాబు షూరిటీ.
భవిష్యత్తు గ్యారంటీ అని.బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారన్నారు. (1) యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి, (2) స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. (3) ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, (4) ప్రతి మహిళకు(వయస్సులోనే 18-59) నెలకు రూ.1500 ఎరూపాయలు, (5) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచరణలో మాత్రం (6) ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అన్నారు.

## బీసీలకు 52% రిజర్వేషన్లు కల్పించవలసిందే, తప్పుడు సర్వేలతో మమ్మల్ని ఎంతకాలం వంచన చేస్తారు.

ఉదయం న్యూస్ వనపర్తి.




.బీసీల పేరుతో పబ్బం గడుపుకుంటున్న పాలకులకు ఇది ఆఖరిగా చేస్తున్న హెచ్చరిక. సతీష్ యాదవ్ బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు. ఈరోజు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, మహబూబ్నగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో సూర్యారావు అధ్యక్షతన జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశానికి అతిథిగా హాజరై ప్రసంగించిన ఉమ్మడి జిల్లా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి ఓట్లతో పబ్బం గడుపుకుంటున్న పాలకులు బీ.సీల పేరుతో మోసం చేస్తున్నారని బీసీల నిజమైన శాతాన్ని నిర్భయంగా ప్రకటించి చట్టసభలలో మాకు రావాల్సిన శాతాన్ని మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాకు రావాల్సిన సీట్లలో మీరు కూర్చున్నారు కనుక రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తిస్థాయిలో మా సీట్లు మాకు ఇచ్చే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, లేనియెడల బాధ్యులను బీసీలు వెంటపడి ఓడించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులు శ్రీనివాస సాగర్, కొత్తగొల్ల శంకర్, లోక్సత్తా జిల్లా అధ్యక్షులు సూగూరు రాజ్ కుమార్, బొడ్డుపల్లి సతీష్, పుట్టపాక బాలు, పాషా, శివకుమార్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# మోదీ బీసీ అయితే మాకేంది ఓసీ అయితే మాకేంది..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అన్న కవితకాంగ్రెస్ బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని మండిపాటు,రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని వ్యాఖ్య..

బీసీ కులగణన అంశం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్, బీజేపీలు నాటకాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. తెలంగాణ కుల సర్వేలో బీసీల తప్పుడు లెక్కలపై జరుగుతున్న చర్చను పక్కదోవ పట్టించడానికి, మోదీ బీసీనా? కాదా? అనే చర్చకు సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని విమర్శించారు. రాహుల్ గాంధీది ఏ మతమంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ చర్చను కొనసాగించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు.




కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.

మోదీ బీసీ అయితే మాకేంది? ఓసీ అయితే మాకేంది? అని కవిత అన్నారు. బీసీల జనాభాను కరెక్ట్ గా లెక్కించాలనేదే తమ డిమాండ్ అని చెప్పారు. పక్కా లెక్కలతో అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు పెట్టాలని దాన్ని కేంద్రంలో బీజేపీ ఆమోదించాలని అన్నారు. ఇది చేయకుండా మోదీ కులం గురించి, రాహుల్ మతం గురించి మాట్లాడు కుంటున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలను మోసం చేయవద్దని హెచ్చరించారు. వంకర టింకర మాటలు మాట్లాడుతూ ప్రజలను రేవంత్ రెడ్డి ఆగం చేస్తున్నారని దుయ్యబట్టారు.

14 నెలల పాలనలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నరకం చూపిస్తోందని అన్నారు. ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ను తలుచుకోని గుండె లేదని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారు కాబట్టే కేసీఆర్ ను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. అందరి ఆశీర్వాదంతో తన శక్తి యుక్తులతో రాష్ట్రాన్ని కేసీఆర్ ముందుకు తీసుకెళతారని అన్నారు.

# నేను వస్తున్నా మీరు రండి: అసెంబ్లీకి కేసీఆర్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసిఆర్ శాసనసభ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు కనబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు గులాబీ పార్టీ ఇప్పుడు వ్యూహాలు సిద్ధం చేస్తుంది. బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టాలని టార్గెట్ గా పెట్టుకుంది బిఆర్ ఎస్. కెసిఆర్ అసెంబ్లీ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పదేపదే రెచ్చగొడుతూ వస్తున్నారు. అయినా సరే కేసీఆర్ సమావేశాలకు దూరంగానే ఉంటున్నారు. ఆరోగ్య కారణాలతో ఆయన సమావేశాలకు రావడం లేదని కొంతమంది, ఇక రేవంత్ ను సీఎం హెూదాలో చూడటం ఇష్టం లేక రావటం లేదని మరి కొంతమంది అంటున్నారు. అయితే కేసీఆర్ రాకపోతే గులాబీ పార్టీ శాసనసభలో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని, కేటీఆర్, హరీష్ రావు వంటి వాళ్ళు ఎంత మాట్లాడిన మీడియాలో హడావుడి జరగదని, కాబట్టి కెసిఆర్ సభకు హాజరై ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని గులాబీ పార్టీ కార్యకర్తలు కూడా కోరుకుంటున్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఇన్నాళ్లు మౌనంగానే ఉండిపోయారు. కనీసం మీడియా సమావేశాలు కూడా కేసీఆర్ నుంచి పెద్దగా రాలేదు. ఇక ఇప్పుడిప్పుడే ఆయన మీడియాలో కనబడుతున్నారు. ఆరోగ్యంగా కాస్త కెసిఆర్ కోలుకోవడంతో అటు గులాబీ పార్టీ శ్రేణులు కూడా సంబరాలు చేసుకుంటున్నాయి. కేసీఆర్ మీడియాలో మాట్లాడితే కచ్చితంగా హడావుడి వేరే స్థాయిలో ఉంటుంది.

అవసరమైతే జాతీయ మీడియాను కూడా తన వైపుకు తిప్పుకునే సత్తా కేసీఆర్ లో ఉంది. ఇప్పుడు బీజేపీ తెలంగాణలో బలపడే ప్రయత్నం చేయడం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కూడా లాక్కునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టడంతో కేసీఆర్ జాగ్రత్త పడుతున్నట్టుగానే కనబడుతుంది. ఇక తమ పార్టీ మాజీ మంత్రులకు కూడా ఇప్పటికే కేసీఆర్ స్వయంగా ఫోన్లు చేసి సభకు రావాలని, ఎమ్మెల్యేలు కాని వారు మీడియా సమావేశాలు పెట్టి నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా ప్రసంగాలు చేయాలని కేసిఆర్ సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.

# చేతులు ఏత్తిసిన చిట్టిల వ్యాపారి..?

**లబోదిబో అంటున్న బాదితులు**

**పాలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన చిట్టి దారులు**

**దాదాపు కొటి రూపాయలు పైనే**

ప్రకాశం జిల్లా, ఉదయం న్యూస్

ప్రకాశం జిల్లా పొదిలిలో సంఘటననిర్వహకురాలు ప్రభుత్వ ఉద్యోగి భార్య కావడం విశేషం ప్రకాశంజిల్లా పొదిలి పట్టణంలో చిట్టివ్యాపారి చేతులెత్తేసింది .మధ్యతరగతి కుటుంబికులు వారి వారి అవసరాల కొసం చిట్టిలు వేసి సమయం ముగిసిన నగదు తిరిగి ఇవ్వక పొవడంతో నిర్వహకురాలి పై పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు.గత కొన్ని నెలలుగా ప్రతీ రొజు ఇవాళ ఇస్తాను రేపు ఇస్తాను అని మాయ మాటలు చెప్పి తిరా ఉడాయించడానికి సిద్ధమైందని అనుమానం రావడంతో



ఒక్క సారిగా అందురు నిలదీయడంతో నిర్వహకురాలు చేతిలెత్తేసింది, దింతో పలువురు పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.నిర్వహకురాలు భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో ఆ మహిళను నమ్మి చిట్టిలు వేశామని బాదితులు ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల రూపాయలు చిట్టిలు వేశి ఒక్క సారిగా నిర్వహకులు రాలు చేతులు ఏత్తేయడంతో బాధితులు దిక్కొతొచని పరిస్థితిలో ఉన్నారు.బాదితులు కొద్దిమంది మాత్రమే పొలీసులను సంప్రదించగా ఇంకా కొంతమంది ఫిర్యాదు చేయవలసి ఉందని వారు తెలిపారు.చిట్టిల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేశి చేతులు దులుపుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకొవాలని బాధితులు కొరుతున్నారు.అనాధికారికంగా నిర్వహించే చిట్టి పాటలను నమ్మవద్దని నగదు పొదుపు చేయలనుకుంటే పొస్టల్ బ్యాంక్ వంటి ప్రభుత్వ సంస్థలలో పొదుపు చేసుకొవాలని అధికారులు సూచిస్తున్నారు.

## తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ ఓబీసీ నేత కీలక వ్యాఖ్యలు:

నాలుగేళ్లూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని స్పష్టీకరణ

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

భవిష్యత్తులో కాంగ్రెస్ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని వెల్లడి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ.




తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిలో ఎలాంటి మార్పు ఉండదని, కానీ భవిష్యత్తులో తమ పార్టీ నుండి బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని ఏఐసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాబోయే నాలుగేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా కొనసాగుతారని స్పష్టం చేశారు. ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ, తెలంగాణకు మున్ముందు బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. భవిష్యత్తు అంతా బీసీలదే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణన దేశంలోని అన్ని రాష్ట్రాలకు కనువిప్పు కలిగిస్తుందని ఆయన అన్నారు. బీసీలకు ఇదొక గేమ్ ఛేంజర్ అని వ్యాఖ్యానించారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఓబీసీలు లేరని, అన్ని పోస్టులలో కూడా అగ్ర కులాల వారే ఉన్నారని అన్నారు. దేశంలో 1 శాతం ఉన్న అగ్రకులాల చేతుల్లో 40 శాతం దేశ సంపద ఉందని ఆయన విమర్శించారు. అన్నింటా అన్ని కులాలకు సమ ప్రాధాన్యం దక్కాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం త్వరలో తీసుక రానున్న బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 46 శాతం, మైనార్టీలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలహీనుల వైపు నిలబడుతుందని ఆయన అన్నారు తాము ఎప్పుడూ ఓబీసీలకు వ్యతిరేకం కాదని ఆయన అన్నారు.

## రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

వేసవి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్న రేవంత్ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని సూచన.పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశంవేసవి నేపథ్యంలో రాబోయే మూడు నెలల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వివిధ

ప్రాజెక్టుల కింద సాగు అవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులతో సీఎం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు.




ఎండలు పెరిగే కొద్దీ తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని.. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత కోటా కంటే ఎక్కువ నీటిని ఏపీ తరలించకుండా అడ్డుకట్ట వేయాలని అన్నారు. దీనికి టెలిమెట్రీ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

# దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారు:

తిరుపతి లో సీఎం చంద్రబాబు

తిరుపతి, ఉదయం న్యూస్

తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో ప్రారంభించిన సీఎం చంద్రబాబు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో మనం చాలా ముందున్నామని వ్యాఖ్యలు




తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో,ను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధానమంత్రి గా ఉన్నారని చంద్రబాబు కొనియాడారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం లో మనం చాలా ముందున్నామని, దేశంలో యువత ఎక్కువగా ఉండడం మనకు మరో అదృష్టమని అన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో ఒకటి లేదా రెండో స్థానానికి ఎదగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

టెక్నాలజీ సాయంతో ఆలయాల్లో కార్యక్రమాలు సులభతరం అవుతున్నాయని అన్నారు. దేవుడి పేరిట సమాజానికి సేవ చేసేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. దేవుడికి సేవ చేయడం అన్నిటి కంటే ఎంతో గొప్పది అని పేర్కొన్నారు. తిరుమల బాలాజీ అంటే కోట్ల మంది భక్తులకు నమ్మకం, ప్రగాఢ విశ్వాసం అని వివరించారు.

ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచామని వెల్లడించారు. ఏడు నెలల్లోనే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రాష్ట్రంలోని అర్చకులకు వేతనాలు, వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రముఖ ఆలయాలకు కమిటీలు ఏర్పాటు చేసి కార్యక్రమాల నిర్వహణ చేపడుతున్నామని వివరించారు.

దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. ప్రధాన ఆదాయ వనరులు కూడా అని అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కాలంలో అందరూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎందరో భక్తులు రూ. కోట్లలో విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. విరాళాలను విద్య, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని తెలిపారు.

ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తిరుమలలో 75 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో ఆలయాలది ప్రధాన పాత్ర అని తెలిపారు.

నాడు ఎన్టీఆర్ ఏపీ దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఇవాళ నిత్యం లక్షల మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు పెరుగుతున్నాయని, ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. ఏపీలో దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# ఫార్ములా ఈ రేసు కేసు షెడ్డుకెళ్లినట్లే..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

తెలంగాణలో రాజకీయ సంచలనం సృష్టిస్తుందనుకున్న కేసుల్లో ఒకటి ఫార్ములా ఈ రేసుకేసు ఇప్పుడు ఈ కేసులో ఎవరూ చప్పుడు చేయడం లేదు. మంచి వేడి మీద ఉన్నప్పుడు ఫార్ములా ఈ రేసును నిర్వహిస్తున్న ఎస్ఈవో కంపెనీకి నోటీసులు జారీ చేశారు. ఇక తప్పదన్నట్లుగా ఆ కంపెనీ ప్రతినిధులను వర్చువల్ గా ప్రశ్నించినట్లుగా పోలీసులు మీడియా కు సమాచారం ఇచ్చారు. అంతకు మించి ఈ కేసులో కదలకలేమీ కనిపించడం లేదు.బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయే ముందు అక్రమంగా రూ. యాభై కోట్లు ఎఫ్ఈవో కంపెనీకి తరలించారనేది అభియోగం. ఇందులో కుట్ర ఉందని చెప్పి కేసులు పెట్టేందుకు గవర్నర్ అనుమతి తీసుకున్నారు. చాలా సమయం తీసుకుని కేసులు



పెట్టారు. ఈ కేసుల్లో ఐఏఎస్ అర్వింద్ కుమార్ ను అప్రూవర్ గా చేసి కేటీఆర్ ను అరెస్టు చేస్తారని అనుకున్నారు. కానీ ఏ ఒక్క అడుగు ముందుకు వేయడం లేదు. కేటీఆర్ ను ప్రశ్నించారు కానీ అరెస్టు వరకూ వెళ్లలేదు.అరెస్టులు చేయాలనుకుంటే ఏ అడ్డంకి లేదు. చివరికి సుప్రీంకోర్టులోనూ కేటీఆర్ కు ఊరట లభించలేదు. అంతా జరిగిన తర్వాత ఇప్పుడు ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు పూర్తిగా సైలెంట్ అయిపోయాయి. ఈ కేసులో ఎలాంటి తదుపరి చర్యలు ఉంటాయో కూడా క్లారిటీ లేదు. అక్రమంగా తరలి పోయాయనని చెబుతున్న నగదు మళ్లీ బీఆర్ఎస్ పెద్దలకు చేరిందా, లేకపోతే స్పాన్సర్ షిప్ రద్దు చేసుకున్న గ్రీన్ కో తో ఏమైనా క్విడ్ ప్రో కో జరిగిందా, ఇలాంటివన్నీ తేల్చడానికి సోదాలు కూడా చేశారు. ఏం బయటపడిందో మాత్రం ఎవరికీ తెలియదు.

మరో వైపు ఈడీ కూడా ఈ కేసు విషయంలో మొదటగా దూకుడుగా వ్యవహరించింది. తర్వాత పట్టించుకోవడం లేదు. న్యాయపరంగా అన్ని ఎదురు దెబ్బలు తిన్న కేటీఆర్, అరెస్టు కాకుండా సేఫ్ గా ఉంటున్నారు. అరెస్టు చేస్తే అనవసరంగా వాళ్లకి మైలేజీ ఇచ్చినట్లవుతుందని అనుకుంటున్నారేమో కాని సైడ్ చేసేస్తున్నారు.

## నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ గా జ్ఞానేశ్ కుమార్ నియామకం రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఉదయం న్యూస్

భారత నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్గా జ్ఞానేశ్ కుమార్ నియమితు లయ్యారు ఎన్నికల కమిషనర్ ఈసీ, గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని త్రిసభ్య సెలక్షన్ కమిటీ ఖరారు చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఈసీ, ఎన్నికల కమిషనర్ ఈసీ, పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఈ నోటిఫికేషన్లలో వెల్లడించారు.



కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితాలో జ్ఞానేశ్ కుమార్ను ప్రధాన ఎన్నికల కమిషనర్గా ఎంపిక చేశారు.

దీంతో సెలక్షన్ కమిటీ ఖరారు చేసిన నూతన సీఈసీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అనంతరం సోమవారం రాత్రి భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.

19న జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్ ఈ పదవిలో 2029 జనవరి 26 దాకా కొనసాగుతారు.

జ్ఞానేశ కుమార్ కేరళ క్యాడర్కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈయన 2024 మార్చిలో ఎన్నికల కమిషనర్ ఈసీ,గా నియమితులయ్యారు. కొత్త సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పర్యవేక్షణలోనే బిహార్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జ్ఞానేశ్ కుమార్ కేంద్ర హెూంశాఖలో పని చేస్తున్న సమయంలో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లు రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు.




## హైడ్రా తీరుపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఎన్ని సార్లు చెప్పినా నిబంధనలు ఎందుకు పాటించరు చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేస్తారా,సెలవు రోజు కూల్చివేతలు చేయడం అలవాటుగా మారిందని మండిపడ్డ హైకోర్టు

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగిలో సెలవు రోజు ఆదివారం, ప్రవీణ్ అనే వ్యక్తికి సంబంధించిన షెడ్ ను అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా కూడా అతనికి నమాచారం ఇవ్వకుండా కూల్చివేయడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు.

విచారణ చేపట్టి అక్కడి హైడ్రా ఇన్స్పెక్టర్ రాజశేఖర్ పై మండిపడ్డ జస్టిస్ కె.లక్ష్మణ్

దీంతో సెలవు రోజు కూల్చివేతలు చేయొద్దని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఎందుకు అమలు చేయడం లేదని హైడ్రాకు మొట్టికాయలు వేసిన జస్టిస్ కె.లక్ష్మణ్.

## శంషాబాద్ విమానాశ్రయంలో పెద్దమొత్తంలో విదేశీ కరెన్సీ పట్టుబడింది..?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

హైదరాబాద్ నుంచి దుబాయ్కి వెళు తున్న ఓ ప్రయాణికుడి కదలికల పై సీఐ ఎస్ఎఫ్ అధికారులకు అనుమానం వచ్చింది.దీంతో అతడిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 22 లక్షల విలువైన విదేశీ కరెన్సీ లభించింది కరెన్సీని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.

ప్రయాణికుడిని అమీర్ అహ్మద్ గా గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## కోహెడ మండలంలో తంగళ్లపల్లి కస్తూర్బా బాలికల వసతి గృహమును సందర్శించిన ఆధనపు కలెక్టర్ అగర్వాల్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ కోహెడ మండలంలోని తంగళ్ళపల్లి గ్రామంలో కస్తూర్బా బాలికల వసతి గృహమును సందర్శించి వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరియు మెను ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో స్వయంగా భోజనం చేసి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు మెను ప్రకారంగా నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని అధికారుల ఆదేశించినారు అనంతరం తంగళ్ళపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించినారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరీష్ కుమార్, తహసిల్దార్ సురేఖ, మండల వైద్యాధికారిణి డాక్టర్ నిమ్రా, మండల విద్యాధికారి పద్మ అయ్య, ఇన్చార్జి ఎంపిఓ శోభా, సిడిపిఓ జయమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, పంచాయతీ కార్యదర్శి రమేష్ మరియు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి కృషి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగు దేశం పార్టీబద్వేలునియోజ కవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంబద్వేలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎరసాల కృష్ణారెడ్డి, బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు రామచంద్రారెడ్డి,రమణారెడ్డి, రామ మోహన్ రెడ్డి,పాణ్యం సత్యం, హర్షవర్ధన్ రెడ్డి,జయరాం గౌడ్ ల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలస పాడు, బి.కోడూరు మండలాలకు చెందిన దాదాపు 30 మంది పాత్రికే యులు రితీష్ రెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా వారు పది సంవత్స రాలుగా ఇంటి స్థలాల కోసం ధర కాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేద



ని తమరు మా విన్నపాన్ని మన్నిం చి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్ రెడ్డి సానుకూలంగాస్పందించిజర్నలి స్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తు న్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు.అప్పుడే చెప్పా ను తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వస్తే వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేస్తామని చెప్పానని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా అందరికి ఇంటి స్థలాలు ఇచ్చి,ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు.నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలి తం త్వరలోనే నా వంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరివినతిపత్రాలు తీసుకుని ఆర్డీఓ, తహశీల్దార్ల కు పంపి వారి ద్వారా పంపిణీ కి కృషి చేస్తామన్నా రు.ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పా టు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకసరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పోరుమా మిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ని ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు....

## బొల్లెద్దుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నూతన మండల కమిటీ

**ఉదయం న్యూస్ :దేవనకొండ**



జిల్లా అధ్యక్షులు రామకృష్ణ అన్నగారు ఆదేశాల మేరకు ఈరోజు మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ వేయ్యడం జరిగింది .
ఉపాధ్యక్షులు
సుధాకర్, విరభద్రి,ఉసేని, సోమేశ్వరావ్,
ప్రధాన కార్యదర్శిగా రంగస్వామికార్యదర్శులు మహేష్, నాగరాజు, చిన్న సుంకన్న,
జయరాం, కోశాధికారి రంగస్వామిగా కమిటీ వెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో బొల్లెద్దుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కి మనమంతా పాటుపడాలిఅని నిత్యం ప్రజాలకు అందుబాటులో ఉండిప్రజా సమస్య లను ప్రభుత్వం దృష్టికి కి తీసుకువచ్చి సమస్య పరిష్కరం దృష్ట పని చెయ్యాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేర్చే విందంగా కృషి చెయ్యాలి అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి స్నేహితుడి కొడుకు రిసెప్షన్ కు హాజరైన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ వనపర్తి**



ఖిల్లా ఘణపురం మండల కేంద్రానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు శ్రీరాములు కుమారుడి రిసెప్షన్ కు మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ సందర్భంగా ఆయన మిత్రుడి కుటుంబ సభ్యులతో ముచ్చటించార పెళ్లి, రిసెప్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు, రిసెప్షన్కు హాజరైన తనతో పాటు పదో తరగతి చదువుకున్న మిత్రులతో ఆయన కాసేపు గడిపారు అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించి బంధుమిత్రులతో కలిసి అయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యాన శాఖ వారు రైతులకు అవగాహన కార్యక్రమం

**పత్తికొండ నూర్ :(ఉదయంన్యూస్)**



పత్తికొండ మండలం లోని హెూసూరు గ్రామము లో ఉల్లి పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా మండల ఉద్యాన అధికారి డి దస్తగిరి మరియు మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు పాల్గొన్నారు ఉల్లి పంటలో విత్తనాల ఎంపిక లో భాగంగా మేలు రకము విత్తనాలను హైబ్రిడ్స్ విత్తనాలను వాడుకోవాలని తెలియజేశారు ఎత్తు నారుమడులలో పంట సాగు చేయడం వల్ల దిగుబడి పెంచుకోవచ్చు అని తెలియజేశారు ఉల్లిలో వచ్చు కుళ్ళు తెగులు గురించి క్లుప్తంగా రైతులకు తెలియజేయడం జరిగింది మరియు వాము పంట యొక్క మెలకువలు దిగుబడి ఎలా పెంచుకోవాలని రైతులకు క్లుప్తంగా తెలియజేయడం జరిగింది మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు మాట్లాడుతూరైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.

ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం.రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.

ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.

భూ ఆధారిత పథకాలైన1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.అన్నదాత సుఖీభవ3.పంటల భీమా 4.పంట రుణాలపై వడ్డీ రాయితీ 5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,7.సూక్ష్మసేద్యం పై రాయితీ,8.పంట రుణాలు9.పెట్టుబడి సాయంతదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది.సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు.ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.

నమోదు విధానం రైతులు వారి1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్
3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది అని రైతులకు క్లుప్తంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు బనగాని రాజశేఖర్, శివ కుమార్ మరియు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ మరియు శ్రీనాథ్ ఉద్యాన విస్తరణ అధికారి నాగ సునీల్ కుమార్ ఆర్ఎస్కే సిబ్బంది శివ రమేష్ పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టుల అభివృద్ధి కి కృషి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధి కి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగు దేశం పార్టీబద్వేలునియోజ కవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారంబద్వేలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎరసాల కృష్ణారెడ్డి, బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు రామచంద్రారెడ్డి,రమణారెడ్డి, రామ మోహన్ రెడ్డి,పాణ్యం సత్యం, హర్షవర్ధన్ రెడ్డి,జయరాం గౌడ్ ల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలస పాడు, బి.కోడూరు మండలాలకు చెందిన దాదాపు 30 మంది పాత్రికే యులు రితీష్ రెడ్డి ని కలిశారు. ఈసందర్భంగా వారు పది సంవత్స రాలుగా ఇంటి స్థలాల కోసం ధర కాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేద ని తమరు మా విన్నపాన్ని మన్నిం చి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్ రెడ్డి సానుకూలంగాస్పందించిజర్నలి స్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తు న్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు.అప్పుడే చెప్పా ను తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వస్తే వారి సంక్షేమ అభివృద్ధి కి కృషి చేస్తామని చెప్పానని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి,ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు.నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలి తం త్వరలోనే నా వంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరివినతిపత్రాలు తీసుకుని ఆర్డీఓ, తహశీల్దార్ల కు పంపి వారి ద్వారా పంపిణీ కి కృషి చేస్తామన్నా రు.ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పా టు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకసరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పోరుమా మిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ని ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు....

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదానం మహా ప్రధానం అని దేవనకొండ చింతమాను రంగ స్వామీ శివ స్వాములు పేర్కొన్నారు

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఫిబ్రవరి 18**



దేవనకొండ మండల కేంద్రంలోని శివాలయ శివ స్వాములు అందరూ కలిసి గ్రామములో భిక్షాటన చేసి వచ్చిన కానుకలను దేవనకొండ టర్నింగ్ సమీపంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో గత 15 సంవత్సరాల నుండి బిక్ష ప్రధానం చేస్తున్నామని ప్రతి సంవత్సరం ఐదు రోజులు అన్నదానం చేస్తున్నామని ఇంకా రెండు రోజుల వరకు బిక్ష ప్రధానం చేస్తున్నట్లు చింతమను గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని శివా లయ శివ స్వాములు గ్రామ పెద్దలు ప్రజలు అందరి సహాయ సహకారాలతో బిక్ష ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన భక్తులు భిక్షా శిబిరం దగ్గరకు వెళ్లి గురు స్వాములను సంప్రదించి వారికి తోచిన ఆర్థిక సహాయం సహాయ సహకారాలు అందించి శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున వారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## నేడు కొలిమిగుండ్ల మండలంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటన...

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 18, (ఉదయం న్యూస్):**



నేడు కొలిమిగుండ్ల మండలంలో రోడ్ల భవనాలు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఎన్టీఆర్ సుజలా స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ను రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రామేశ్వర్ రెడ్డి అన్నారు. కావున మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

025

## ఎం పీ జే పిడుగురాళ్ల అధ్యక్షుడిగా మీరజ్

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 18 : మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ పిడుగురాళ్ల పట్టణ కమిటీని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా మీరజ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యం పీ జే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ ఖదీర్ మాట్లాడుతూ, శాంతి, న్యాయం కనుమరగయ్యాయని అలాంటి వారి కోసం యం పీ జే ఆవిర్భవించిందని అన్నారు. యంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ మాట్లాడుతూ, యంపీజే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రభుత్వానికి ప్రజల మధ్య ఒక వారధిగా అలాగే యంపీజే ఆశయాలు, లక్ష్యాలు ఉన్నతమైనవని వాటికోసం సంస్థ సభ్యులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంజుమాన్ కమిటీ అధ్యక్షులు జనాబ్ ఉస్మాన్ సాహెబ్ ఆధ్వర్యంలో యంపీజే పిడుగురాళ్ల శాఖ అధ్యక్షుడిగా షేక్ మీరజ్, ఉపాధ్యక్షుడిగా షేక్ నూర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇర్ఫాన్, కోశాధికారిగా షేక్ ఉమర్, సహాయ కార్యదర్శిగా షేక్ అబ్దుల్, షేక్ రఫీ, షేక్ జానీ భాషా తదితరులు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంపీజే మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ బాషా, జేఐహెచ్ పట్టణ అధ్యక్షులు షేక్ కరీం ఐ వై ఎం పట్టణ అధ్యక్షులు అబ్దుల్ కరీమ్, మౌలానా మెహబూబ్, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పనులను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు మండల కేంద్రంలోని ఈ మార్కెట్ ఉపయోగం లోకి వస్తే ఎంతోమంది చిరు వ్యాపారులకు దోహదపడు తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు వనపర్తి జిల్లా కేంద్రానికి, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి మధ్యలో ఉండే ఖిల్లా ఘనపురం మండల కేంద్రం అన్ని రకాల వ్యాపారాలకు నెలువుగా ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల వారికి, గిరిజనులకు ఇక్కడ వ్యాపారాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారులి. ఖిల్లా ఘనపురం తో పాటు పెద్దమందడి, మూసాపేట్, బిజినపల్లి, భూత్పూర్, మండలాల ప్రజలు అనునిత్యం ఇక్కడికి వస్తూ ఉంటారని ఆయన పేర్కొన్నారువ్యాపారాలకు అణువుగా ఉండే ఈ మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారులికార్యక్రమంలో మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రకాష్, రాజు, రమేష్, జయాకర్, లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఫిబ్రవరి 18 :**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని మరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 21 మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు చెక్కుల పంపిణీ వేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.21,07,128/-(ఇరవై ఒక్క లక్ష ఏడు వేల నూట ఇరవై ఎనిమిది) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# ఇంట్లో పెళ్ళాం వద్దు బయట పెళ్ళాలు ముద్దు:

**గుంటూరు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డీఐజీ కిరణ్**

**గుంటూరు జిల్లా, ఉదయం న్యూస్**



గుంటూరులో స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డీఐజీ కిరణ్ పై కేసు
స్టాంప్స్ అంటే రిజిస్ట్రేషన్ డీఐజీ వికృత చేష్టలు కట్టుకున్న భార్యకు చిత్రహింసలు.
పలువురు మహిళలతో అక్రమ సంబంధాలు పెట్టుకున్న అధికారి కిరణ్వేరే మహిళలతో ఉన్న ఫోటోలు భార్యకు పంపి మానసిక వేధింపులు.
గత రాత్రి భార్యను చితకబాదిన భర్త దాడిలో స్పృహ కోల్పోయిన భార్య,
భర్తపై అరండల్పేట స్టేషన్లో భర్త కిరణ్పై కేసు నమోదు.
భార్యకు అండగా వచ్చిన బంధువులపై అట్రాసిటీ కేసు పెడతానని భర్త బెదిరింపులు.
పలువురు మహిళలతో వివాహేతర సంబంధాలు.
ప్రశ్నించిన భార్యను చితకబాదిన భర్త కిరణ్
భర్త దాడిలో భార్యకు తీవ్రగాయాలు ఆస్పత్రికి తరలింపు.

# చేతులేత్తిసిన చిట్టిల వ్యాపారి...

**లబోదిబో అంటున్న బాదితులు ....**

**పోలీస్ స్టేషన్ కు క్యూ కట్టిన చిట్టి దారులు...**

**దాదాపు కోటి రూపాయలు పైనే...**

**ప్రకాశంజిల్లా పొదిలిలో సంఘటన....**

**నిర్వహకురాలు ప్రభుత్వ ఉద్యోగి భార్య కావడం విశేషం ....**

**ప్రకాశంఉదయం న్యూస్):**

జిల్లా పొదిలి పట్టణంలో చిట్టివ్యాపారి చేతులెత్తేసింది. మధ్యతరగతి కుటుంబికులు వారి వారి అవసరాల కొసం చిట్టిలు వేసి సమయం ముగిసిన నగదు తిరిగి ఇవ్వకపొవడంతో నిర్వహకురాలిపై పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు.



గత కొన్ని నెలలుగా ప్రతీ రొజు ఇవాళ ఇస్తాను రేపు ఇస్తాను అని మాయ మాటలు చెప్పి తిరా ఉడాయించడానికి సిద్దమైందని అనుమానం రావడంతో ఒక్క సారిగా అందురు నిలదీయడంతో నిర్వహకురాలు చేతిలెత్తేసింది, దింతో పలువురు పొలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.నిర్వహకురాలు భర్త ప్రభుత్వ ఉద్యోగి కావడంతో ఆ మహిళను నమ్మి చిట్టిలు వేశామని బాదితులు
ఆవేదన వ్యక్తం చేశారు.లక్షల రూపాయలు చిట్టిలు వేశి ఒక్క సారిగా నిర్వహకులు రాలు చేతులేత్తేయడంతో బాధితులు దిక్కొతొచని పరిస్థితిలో ఉన్నారు.బాదితులు కొద్దిమంది మాత్రమే పొలీసులను సప్రదించగా ఇంకా కొంతమంది ఫిర్యాదు చేయవలసి ఉందని వారు తెలిపారు.చిట్టిల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేశి చేతులు దులుపుకున్న మహిళపై కఠిన చర్యలు తీసుకొవాలని బాధితులు కొరుతున్నారు.అనాధికారికంగా నిర్వహించే చిటిపాటలను నమ్మవద్దని నగదు పొదుపు చేయలను కుంటే పొస్టల్,బ్యాంక్ వంటి ప్రభుత్వ సంస్థలలో పొదుపు చేసుకొవాలని అధికారులు సూచిస్తున్నారు.

## మద్దూరు రైతు భరోసా కేంద్రం నందు పొలంపిలుస్తోంది

**చాగలమర్రి ఉదయం న్యూస్:**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని మద్దూరు రైతు భరోసా కేంద్రం నందు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారు మాట్లాడుతూ మొక్కజొన్న,వరి మరియు సజ్జ పంటలలో సమతుల్య ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతింటుందని సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారా నేల పాడవకుండా కాపాడవచ్చునని తెలిపారు. రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడుతున్నారు. రసాయనిక ఎరువులైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడడం వలన నేల ఉదజని సూచికలో మార్పులు చెంది చవుడు బారిపోతాయి. ఫలితంగా పంటల దిగుబడి తగ్గుతుంది. కేవలం రసాయనిక ఎరువులు కాకుండా పశువుల ఎరువు, వర్మి కంపోస్ట్ వంటి వాడకం వలన నేల ఆరఒగ్యం కాపడవచ్చునని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం చేపట్టిన రైతు విశిష్ట సంఖ్య కొరకు భూమి గల ప్రతి రైతు తమ పొలం కలిగిన రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం నుండి పొందే ప్రతి పథకం నకు ఇదే ప్రామాణికం అని తెలిపారు. ఈ పంట నమోదుకు ఈ నెల 25 చివరి తేదీ కనుక ఈ పంట నమోదు కాని రైతులు ఎవరైన ఉన్నచో పంట నమోదు చేసుకోవాలని కోరడమైనది.

## తిమ్మనపల్లిలో రైతు సదస్సులు రైతులకు రాబడి పెంచడమే లక్ష్యం

**రైతన్నలు సూక్ష్మ పోషకాలలోపాలను గుర్తించాలి**

**సిరివెళ్ల ఉదయం న్యూస్):**



రైతులకు రాబడి పెంచడమే లక్ష్యంగా వినూత్న ఆగ్రో టెక్ ఎల్ ఎల్ పి సంస్థ లక్ష్యమని, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న రైతన్నలకు అధిక దిగుబడులు అందించేందుకే రైతు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వినూత్నఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్ . వినీత్ లు అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా వెలుగోడు మండలం తిరుమల గ్రామంలో తిమ్మన పల్లె గ్రామంలో రైతన్నలకు వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో
రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో వచ్చే తెగుళ్లు వాటి నివారణ చర్యలపై, సేంద్రియ ఎరువుల వాడటం వల్ల వచ్చే అధిక లాభాలపై రైతన్నలకు అవగాహన కల్పించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటలో సూక్ష పోషకాల లోపాలను గుర్తించాలన్నారు. అధిక కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని, భూమిలో సూక్ష్మ జీవుల వృద్ధిరేటు పెరిగేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. సేంద్రియ ఎరువులతోనే తక్కువ పెట్టుబడితో పంటల సాగు ను చేపట్టి అధిక దిగుబడులు సాధించేలా రైతులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. అనంతరం రైతులతో కలిసి సేంద్రియ ఎరువుల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. రైతులకు పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "జ్ఞానజ్యోతి" కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం..

**ఆళ్లగడ్డ ఉదయం న్యూస్:**



ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు శోభా వివేకవతి, గంగాధర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ తేజేశ్వరి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ శోభ వివేకవతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలందరికీ విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలను 6 రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల వయసు గల పిల్లలకు అక్షరాస్యత, పునాది విద్య, సంఖ్యా శాస్త్రము, పిల్లలలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు బోధనా ప్రణాళిక పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ఆళ్లగడ్డ మండలంలోని 83 మంది అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శోభా వివేకవతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి జ్యోతి రత్నకుమారి, సిడిపిఓ తేజేశ్వరి, అంగన్వాడి సూపర్వైజర్లు పార్వతి దస్తగిరమ్మ, డిఆర్పీలు జ్యోతి శ్రీధర్ రావు వెంకటేశ్వర్లు , మండలంలోని అన్ని సెంటర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీ.సీ సహకార రుణాలపై నేడు బ్యాంకర్లతో సమీక్ష సమావేశం

**ఆళ్లగడ్డ ఉదయం న్యూస్:**

ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీసీ సహకార రుణాలపై బ్యాంకింగ్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ ఖాన్ తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ, ఈ బీసీ రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంబంధించి స్కూటీని కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. బ్యాంకు అధికారులు సంతృప్తి చెందిన లబ్ధిదారులకు రుణాలు మంజూరు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ వివరించారు.

## అరటి తోటలు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల, ఫిబ్రవరి 18:-**

సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో అరటి తోటలు, పూల తోటల నర్సరీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. మంగళవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం, బోయలకుంట్ల గ్రామాలలోని అరటి తోటలు, పూల, కూరగాయల తోటల నర్సరీని పరిశీలించారు. రైతుల పొలాలను సూపర్ చెక్ చేస్తూ ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.బోయలకుంట్ల గ్రామంలో జింక నారాయణ, లక్ష్మీ దంపతుల పూల, కూరగాయ తోటల నర్సరీలను పరిశీలిస్తూ మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ ప్రశంసిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.డిపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## ఎన్నికలప్పుడు మొత్తుకున్నా వినలేదు..ఆ డబ్బులెక్కడ...

ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి వచ్చిన కూటమి తొమ్మిది నెలల పాలనలో చేసిన విధ్వంసాలు అన్నీ ఇన్నీ కావన్నారు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదర గొట్టిన చంద్రబాబు.. ఆ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కూటమి 9 నెలలో పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పులపాలైందని.. తనలా చంద్రబాబు పథకాలకు బటన్ ఎందుకు నొక్కలేకపోతున్నారని ప్రశ్నించారు.

'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ' కాస్త 9 నెలల తర్వాత 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ'గా మారిందని ఎద్దేవా చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎష్ జగన్. ఈ తొమ్మిది నెలలలో కూటమి ప్రభుత్వం అప్పుల్లో రికార్డ్ బద్దలు కొట్టిందని.. ఏకంగా 80 వేల కోట్లు అప్పు తెచ్చిందని.. అమరావతి నిర్మాణం పేరుతో మరో రూ.52 వేల కోట్ల అప్పులు చేయబోతోందని ధ్వజమెత్తారు. ఈ 9 నెలల కాలంలో మొత్తం అప్పులు రూ.1.45 లక్షల కోట్లకుపైనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పథకాలు అమలు చేయడం లేదని.. అలాంటప్పుడు ఈ రూ.1.45 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. బటన్ నొక్కడం పెద్ద పనా.. ముసలోళ్లు కూడా బటన్ నొక్కుతారంటూ మాట్లాడిన చంద్రబాబు ఈ తొమ్మిది నెలల్లో ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు జగన్. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఇంటింటా ప్రచారం చేశారని..




'నీకు రూ.రూ. 15వేలు, నీకు రూ.15వేలు' అంటూ గొప్పలు చెప్పి హామీలపై ఇంటింటికీ బాండ్లు కూడా ఇచ్చారన్నారు. ఒకవేళ ఈ హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయమన్నారని.. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, బాండ్ల ఏమయ్యాయో చెప్పాలన్నారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చింది లేదు కానీ ఉన్న ఉద్యోగాలు పీకేశారని మండిపడ్డారు జగన్. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు, మద్యం షాపుల్లో పనిచేసే 18 వేల మంది ఉద్యోగుల్ని తొలగించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను కూడా కుదిం చేస్తున్నారన్నారు. ఐఆర్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగు లను మోసం చేశారని.. పీఆర్సీ చైర్మన్తో బలవంతంగా రాజీనామా చేయించారన్నారు జగన్. ఉద్యోగులకు మూడు డీఏలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయన.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏ నెల ఒకటో తారీఖు జీతాలిస్తున్నారో చెప్పాలని.. ఇది ఆర్థిక విధ్వంసం అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నాలుగు పోర్టులు ప్రారంభించామని.. పది పిషింగ్ హార్బర్ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు జగన్.. వాటిని ఇప్పుడు ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని.. కూటమి అధికారంలోకి వచ్చాక ఆస్తులన్నింటిని అమ్మేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీకి సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖలు రాస్తున్నారని.. చంద్రబాబు దృష్టిలో సంపద సృష్టి అంటే.. తన ఆస్తులు, తన వాళ్ల ఆస్తులు పెంచుకోవడమేనన్నారు. రాష్ట్రంలోఇసుక స్కాంలు జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వ హయాంలో కంటే డబుల్ రేట్లకు ఇసుక అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మద్యం షాపులు ప్రైవేట్ పరంచేశారన్నారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్ని మాఫియాలేనన్నారు. ప్రతీ నియోజక వర్గంలో.. మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

పెద్ద బాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే ఇవన్నీ నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంటే.. చంద్రబాబు ఆదాయం పెరుగుతోందన్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టే సంపద సృష్టి జరగడం లేదని.. రాష్ట్ర ఆదాయం ఆవిరి అవుతోందన్నారు మాజీ ముఖ్యమంత్రి. ఇన్ని జరుగుతున్నా.. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. ప్రశ్నించేవారిని వేధిస్తున్నారని..

సంపాదించే మార్గం ఉంటే తన చెవిలో చెప్పమని చంద్రబాబు అంటున్నారని సెటైర్లు పేల్చారు. చంద్రబాబు మోసాల్లో పీహెచ్డీ చేశారని.. నటనలోనూ మేటి అన్నారు. నటనలో బాబుకి అవార్డు ఇవ్వాల్సిందేన ని.. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమేనన్నారు. తప్పుడు ప్రచారం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని.. దావోస్ పర్యటనలకు వెళ్లి అబద్ధాలు చెప్పారన్నారు. చంద్రబాబు కేంద్ర బడ్జెట్లో ఏం సాధించారని ప్రశ్నించా రు.. చంద్రబాబు పలుకుబడి ఏపాటిదో ఇక్కడే అర్థమవుతోందన్నారు. బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.



## తిరుమల నడకదారిలో వెళ్లేవారికి కీలక సూచనలు

శ్రీవారి భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. తిరుమల నడకదారిలో కొండపైకి వచ్చే భక్తులు జాగ్రత్తగా రావాలని అప్రమత్తం చేసింది. ఇటీవలి కాలంలో తిరుమల నడకమార్గంలో చిరుతల సంచారం పెరిగిపోయిన నేపథ్యంలో.. భక్తులు తగిన చర్యలు తీసుకోవాలని హితవు పలికింది. ఈ క్రమంలోనే తిరుమల నడకమార్గంలో భక్తుల రాకపోకలపై టీటీడీ అధికారులు పలు ఆంక్షలు విధించారు.

గత కొన్నిరోజులుగా తిరుపతి నుంచి తిరుమలకు నడకమార్గంలో.. తరచూ చిరుతలు కనిపించడంతో శ్రీవారి భక్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో ఇలాగే చిరుతలు.. నడక మార్గంలో పలువురు భక్తులపై దాడి చేసిన నేపథ్యంలో.. ప్రస్తుతం చిరుత సంచరిస్తోందనే వార్తలతో మరింత భయపడుతున్నారు. ఈ క్రమంలోనే భక్తుల రక్షణ కోసం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పటిష్ఠ భద్రతా చర్యలు చేపడుతున్నారు. నడకమార్గంలో గస్తీని టీటీడీ విజిలెన్స్ సిబ్బంది మరింత ముమ్మరంగా చేపడుతున్నారు. అదే సమయంలో నడకమార్గంలో వచ్చే భక్తులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుని.. కొండపైకి సురక్షితంగా చేరుకోవాలని సూచిస్తున్నారు. ఇక అలిపిరి నుంచి తిరుమలకు నడక మార్గంలో వెళ్లే భక్తులను తెల్లవారుజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గతంలో లాగే యథావిధిగా అనుమతిస్తున్నారు.

అయితే ఆ తర్వాత భక్తులను ఒంటరిగా కాకుండా గుంపులు గుంపులుగా వదులుతున్నారు. ఒక్కో గుంపులో 70 నుంచి 100 మంది భక్తులు ఉండేలా విజిలెన్స్ సిబ్బంది చూస్తున్నారు. ఇక 12 ఏళ్ల వయసు లోపు ఉన్న చిన్నారులను మధ్యాహ్నం నుంచి అనుమతించడం లేదని టీటీడీ అధికారులు స్పష్టం చేశారు. ఇక రాత్రి 9.30 గంటల తర్వాత అలిపిరి నడక మార్గాన్ని మూసివేస్తున్నట్లు తెలిపారు.

ఇక ఇటీవలె తిరుమల అలిపిరి నడకమార్గంలో చిరుత సంచారం తీవ్ర కలకలం రేపింది. ఈనెల 13వ తేదీన 7వ మలుపు వద్ద చిరుత కనిపించడంతో నడకదారి భక్తులు భయంతో పరుగులు తీశారు. ఇక ఈ సమాచారాన్ని టీటీడీ, అధికారులు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా.. వారు వెంటనే రంగంలోకి దిగి.. సంఘటనా స్థలంలో చిరుత ఆనవాళ్లను గుర్తించే పనిలో పడ్డారు. మరోవైపు చిరుత సంచారం పట్ల భక్తులను అప్రమత్తం చేసిన టీటీడీ అధికారులు.. చీకటి సమయాల్లో ఒంటరిగా తిరగవద్దని సూచించారు. ఎటు వెళ్లినా గుంపులుగా వెళ్లాలని హితవు పలికారు. టీటీడీ అధికారులు ఇచ్చిన ధైర్యంతో భక్తులు తిరుమల కొండకు ఎక్కుతున్నారు.

## ఆర్థరాత్రి వేళ కారులో కేకలు..

బాకీ పడిన జీతం డబ్బులు ఇస్తామని చెప్పి యువకుణ్ని కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టిన ఘటన గుంటూరు జిల్లా తెనాలిలో జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం తెనాలికి చెందిన మణిదీప్ హైదరాబాద్‌లో వ్యాపారం చేసేవాడు. అతని వద్ద పెద్దాపురానికి చెందిన సతీష్ కొంతకాలం పనిచేశాడు. అయితే సతీష్‌కు రెండు నెలల జీతం చెల్లించాల్సి ఉంది. దీని కోసం సతీష్ పదే పదే అడుగుతూ ఉండటంతో మణిదీప్ డబ్బులు ఇస్తానని విజయవాడకు రమ్మన్నాడు. విజయవాడ చేరుకున్న తర్వాత మరికొందరి సాయంతో సతీష్‌ను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెట్టాడు. అయితే అదృష్టం బాగుండి బయటపడిన సతీష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

గుంటూరు జిల్లా తెనాలిలో యువకుడి కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపింది. బాధితుడు చెప్తున్న వివరాల ప్రకారం.. తెనాలిలోని సుల్తానాబాద్‌కు చెందిన మణిదీప్ హైదరాబాద్‌లో వ్యాపారం చేసేవాడు. ఆ సమయంలో మణిదీప్ వద్ద కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన సతీష్ అనే యువకుడు పనిచేశాడు. అయితే పనిచేసినందుకు గానూ సతీష్‌కు మణిదీప్ రెండు నెలల జీతం చెల్లించాల్సి ఉంది. ఈ డబ్బుల కోసం సతీష్.. మణిదీప్‌కు పలుసార్లు ఫోన్ కూడా చేశాడు. అయితే తర్వాత చూద్దాం అంటూ కాలం గడిపిన మణిదీప్.. చివరకు నీ డబ్బులు నీకు ఇస్తానంటూ విజయవాడకు రమ్మన్నాడు. దీంతో నిజంగానే డబ్బులు ఇస్తాడనే ఆశతో సతీష్ పెద్దాపురం నుంచి బయల్దేరి శుక్రవారం సాయంత్రానికి విజయవాడకు చేరుకున్నాడు.

అయితే సతీష్‌ను డబ్బులిస్తానని రమ్మన్నాడే కానీ.. మణిదీప్ మదిలో మరో ఆలోచన ఉంది. సతీష్ విజయవాడ చేరుకున్నాడని తెలియగానే తన మదిలోని ప్లాన్ అమలు చేయడం ప్రారంభించాడు మణిదీప్. సతీష్ విజయవాడ వచ్చిన తర్వాత మణిదీప్, మరో నలుగురి సాయంతో అతణ్ని కిడ్నాప్ చేశారు. సతీష్‌ను కారులో బలవంతంగా ఎక్కించుకుని తెనాలిలోని సుల్తానాబాద్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఒక ఇంట్లో సతీష్‌ను బంధించారు. కారులో వెళ్తున్న సమయంలో సతీష్ మీద దాడి చేసిన మణిదీప్, అతని అనుచరులు.. గదిలో బంధించిన తర్వాత అతనికి కరెంట్ షాక్ ఇచ్చారు. ఆ తర్వాత అర్ధరాత్రి సమయంలో సతీష్‌ను కారులో ఎక్కించుకుని బయల్దేరారు.

అయితే వీరు ప్రయాణిస్తున్న కారు తెనాలి-గుంటూరు వంతెనపైకి రాగానే.. వీరికి ఎదురుగా పోలీస్ వాహనం వచ్చింది. దీంతో పోలీసు జీప్ చూసిన బాధితుడు సతీష్.. కారులో నుంచి గట్టిగా కేకలు వేశాడు. దీంతో పోలీసులు కారును ఆపారు. ఆ వెంటనే కారులో ఉన్న సతీష్ అందులో నుంచి బయటకు దూకి పోలీసులకు తనను కిడ్నాప్ చేసి చిత్రహింసలు పెడుతున్న విషయం వివరించారు. అయితే పోలీసులు కారు ఆపగానే అందులోని కొంతమంది పరారైనట్లు తెలిసింది. మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మొత్తంగా బాకీపడ్డ బకాయి చెల్లిస్తానంటూ గదిలో బంధించి చిత్రహింసలు పెట్టడం స్థానికంగా కలకలం రేపుతోంది.

# ఏప్రిల్‌లో వారి ఖాతాల్లోకి రూ.20 వేలు..

**మత్స్యకారుల జీవన భృతి కోసం రూ.20 వేలు అందిస్తామని నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి మత్స్యకారులకు రూ.20 వేలు అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు.**



ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకారులకు ఏప్రిల్ నెల నుంచి మత్స్యకార భరోసా అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అలాగే మే నెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని క్లారిటీ ఇచ్చారు. విద్యార్థులకు కోసం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తల్లికి వందనం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి.. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

ఏపీలోని రైతులు, మత్స్యకారులకు ప్రభుత్వం త్వరలోనే శుభవార్త వినిపించనుంది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ విషయాన్ని వెల్లడించారు. ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిగా బరిలో ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ తరుపున మంత్రి నిమ్మల రామనాయుడు ప్రచారం చేస్తున్నారు. ఆదివారం పాలకొల్లులో ప్రచారం నిర్వహించిన మంత్రి నిమ్మల.. రాజశేఖర్ విజయం కోసం అందరూ కృషి చేయాలని టీడీపీ శ్రేణులను కోరారు. మండలిలో ఎన్డీఏ కూటమికి మెజార్టీ ఇవ్వాలని గ్రాడ్యుయేట్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి నిమ్మల రామానాయుడు.. మత్స్యకార భరోసా, అన్నదాత సుఖీభవ పథకం అమలుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

సముద్రంలో చేపల వేటను నిషేధించిన సమయంలో మత్స్యకారుల జీవన భృతి కోసం రూ.20 వేలు అందిస్తామని నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి మత్స్యకారులకు రూ.20 వేలు అందజేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. అలాగే మే నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తామని టీడీపీ కూటమి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. అలాగే జూన్ నెలలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తల్లికి వందనం అమలు చేస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15000 చొప్పున అందిస్తామని కూటమి హామీ ఇచ్చింది.

మరోవైపు వచ్చే ఐదేళ్లలో ఏపీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వం ప్రాధాన్యమని.. అదే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అందులో భాగంగానే నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై సంతకం చేశారని గుర్తుచేశారు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అడ్డు వచ్చిందన్న మంత్రి.. ఎన్నికలు ముగియగానే డీఎస్సీ విడుదల చేస్తామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయ పోస్టులకు నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు.

## నో వెయిటింగ్.. సిగ్నలింగ్ వ్యవస్థలో కొత్త విధానం!



రైలు ప్రయాణికులకు శుభవార్త. రైళ్ల కోసం స్టేషన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేకుండా, అలాగే స్టేషన్‌కు కిలోమీటర్ల దూరంలో రైళ్లోనే వెయిట్ చేయాల్సిన పనిలేకుండా ప్రయాణికుల సౌకర్యం కోసం రైల్వే కొత్త విధానం అమల్లోకి తేనుంది. ఈ విషయాన్ని గుంతకల్లు రైల్వే డీఆర్ఎం తెలిపారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుంతకల్లు - మొలగవల్లి స్టేషన్ల మధ్య ఆటోమేటిక్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది విజయవంతంగా అమలవుతోందని.. త్వరలోనే అంచెలవారీగా డివిజన్ మొత్తం దీనిని ఏర్పాటు చేస్తామని గుంతకల్లు రైల్వే డీఆర్ఎం తెలిపారు.

ఏదో అర్జంట్ పని పడుతుంది.. వేరే నగరానికి వెళ్లాల్సి వస్తుంది. దూరమేమో ఎక్కువగా ఉంటుంది. దీంతో హడావిడిగా ప్రయాణానికి సిద్ధమైపోతాం. దూర ప్రాంతం కావటంతో ఖర్చుపరంగా, సౌకర్యంగా ఉంటుందనే కారణంతో బస్సులు బదులు రైళ్లను ఎంచుకుంటాం. రైలు టికెట్ కొనుగోలు చేసో లేదా రిజర్వేషన్ చేసుకునో ఏవేవో తంటాలు పడి సీటు సంపాదిస్తాం. అన్నీ సర్దుకుని రైళ్లో కూర్చుని ప్రయాణానికి సిద్ధమైపోతాం. రైలు వెళ్తూ ఉంటుంది.. అక్కడక్కడా ఆగుతూ.. కొన్ని చోట్ల వేగంగా, మరికొన్ని చోట్ల నెమ్మదిగా.. అలా సాగుతూ.. సాగుతూ.. మనం చేరాల్సిన గమ్యస్థానం దగ్గర్లోకి చేరుకుంటాం. ఇక అప్పుడు మొదలౌతుంది అసలు టెన్షన్..

మనం చేరాల్సిన రైల్వేస్టేషన్ మరికొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అప్పటి వరకూ వేగంగా సాగిన మన రైలు ప్రయాణం అక్కడి నుంచి నెమ్మదిస్తుంది. సముద్రంలో నుంచి ఉవ్వెత్తున ఎగసి వచ్చిన అల.. తీరానికి సమీపించినప్పుడు నెమ్మదించిన మాదిరిగా మన రైలు కూడా.. నెమ్మదిగా కదలడం మొదలెడుతుంది. కొన్నిసార్లు ప్రధాన రైల్వేస్టేషన్‌కు కిలోమీటర్ల దూరంలోని చిన్న స్టేషన్లలో రైళ్లను ఆపివేస్తుంటారు. కారణంగా సిగ్నలింగ్. ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి సిగ్నల్ రాక.. ఆ రైల్వేస్టేషన్‌కు కిలోమీటర్ల దూరంలోనే రైళ్లో వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాగే అదే రైలు ఎక్కాల్సిన వారు కూడా రైలెప్పుడొస్తుందో అంటూ ప్లాట్ ఫామ్ మీద నిరీక్షిస్తూ ఉంటారు. అయితే ఇకపై ఈ ఇబ్బంది తప్పనుంది.

సిగ్నల్ కోసం రైల్వేస్టేషన్‌కు కి.మీల దూరంలోనే రైళ్లోనే నిరీక్షిస్తూ ఉండాల్సిన పరిస్థితి పోతుందని గుంతకల్లు రైల్వే డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా చెప్తున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కొత్త ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తే ఇలా రైల్వేస్టేషన్‌కు కిలోమీటర్ల దూరంలోనే రైళ్లల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి, అలాగే రైళ్ల కోసం రైల్వేస్టేషన్లలో నిరీక్షించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. నూతన సిగ్నలింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు పుస్తకాలను శనివారం ఆవిష్కరించారు. మరోవైపు ప్రస్తుతం రైల్వేస్టేషన్ నుంచి ఓ రైలు బయల్దేరి పూర్తిగా స్టేషన్ దాటిన తరువాతనే మరో రైలు రావడానికి అనుమతి స్తారని గుంతకల్లు రైల్వే డీఆర్ఎం తెలిపారు. కొత్త సిగ్నల్ వ్యవస్థ ద్వారా ఒకదాని వెనుక ఒకటి అన్నట్లుగా రైళ్లను నడిపే అవకాశం ఉంటుందని వివరించారు. దీంతో రైలు ప్రయాణికులు గంటల తరబడి రైల్వే స్టేషన్లలో నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఈ ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను గుంతకల్లు డివిజన్‌లోని గుంతకల్లు - మొలగవల్లి స్టేషన్ల మధ్య ఏర్పాటుచేశారు. అంచెలవారీగా గుంతకల్లు రైల్వేడివిజన్ అంతటా ఈ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వే శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## తిరుమలలో ఇబ్బంది తప్పినట్టే..



శ్రీవారి భక్తులకు తీపి కబురు. శ్రీవారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్న టీటీడీ.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. శ్రీవారి భక్తులు ఎండవేడిమికి, వర్షాలకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు శాశ్వత ప్రాతిపదికన షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. శ్రీవారి ఆలయ మాడవీధుల్లో శాశ్వత షెడ్ల ఏర్పాటు కోసం సాంకేతిక సర్వేను టీటీడీ ఇంజనీరింగ్ సిబ్బంది శనివారం ప్రారంభించారు.

కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల వెంకటేశ్వర స్వామి నిత్యం వేలాది మంది భక్తులు దర్శించుకుంటూ ఉంటారు. సుదూర ప్రాంతాల నుంచి వెంకన్న దర్శనానికి తరలివస్తుంటారు. సాధారణ రోజుల్లో పోలిస్తే సెలవు రోజుల్లోనూ, పండుగ వేళ ఈ రద్దీ మరింత ఎక్కువగా ఉంటుంది. దూర ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ ఉంటుంది. తాజాగా శ్రీవారి భక్తుల కోసం టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

తిరుమల శ్రీవారి దర్శనానికి వేసవి కాలంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. స్కూళ్లు, కాలేజీ విద్యార్థులకు పరీక్షలు ముగిసి సెలవులు రావటంతో పాటుగా ఫలితాలు కూడా వెల్లడి అవుతూ ఉంటాయి. దీంతో తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు భారీగా తిరుమలకు వస్తుంటారు. దీంతో ఏప్రిల్, మే నెలల్లో తిరుమల కొండ భక్తుల రద్దీతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఓ వైపు రద్దీ, మరోవైపు వేసవి తాపంతో భక్తులు ఇబ్బందులు పడుతుంటారు. భక్తులకు సాంత్వన చేకూర్చడానికి టీటీడీ మాడ వీధుల్లో కూల్ పెయింట్ వేయిస్తూ ఉంటుంది. అలాగే శ్రీవారి బ్రహ్మోత్సవాల వంటి వేడుకల సమయంలోనూ మాడ వీధుల్లో భక్తులు ఎండ వేడిమికి ఇబ్బంది పడకుండా టీటీడీ తాత్కాలిక జర్మన్ షెడ్లు, ఇతర షెడ్లను వేయిస్తూ ఉంటుంది. వీటి ఏర్పాటు కోసం భారీగా నిధులను ఖర్చు చేస్తూ ఉంటుంది.

తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మాడ వీధుల్లో జర్మన్ షెడ్లు, తాత్కాలిక షెడ్ల కోసం భారీగా నిధులు ఖర్చు చేయడానికి బదులుగా శాశ్వత ప్రాతిపదికన షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అవసరమైనప్పుడు ఉపయోగించుకుని, అవసరం లేని సమయంలో ఆటోమేటిక్‌గా ముడుచుకునేలా ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. అందులో భాగంగానే ఆలయ మాడవీధుల్లో శాశ్వత షెడ్ల ఏర్పాటు కోసం సాంకేతిక సర్వే ప్రారంభించారు, శనివారం టీటీడీ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో ఆలయం ఎదుట, మాడవీధుల్లో సర్వే చేపట్టారు. ఇవి పూర్తి అయితే వేసవి కాలంతో పాటుగా, బ్రహ్మోత్సవాల వంటి వేడుకల సమయంలోనూ భక్తులకు ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా, అనుకూలంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.

## మంగళగిరిలో భారీ చోరీ..

గుంటూరు జిల్లాలో భారీ దొంగతనం చోటు చేసుకుంది. ఏకంగా 5 కిలోల బంగారు నగలను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకుపోయారు. ఆ బంగారు ఆభరణాల విలువ రూ.4 కోట్లకుపైనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ దొంగతనం ఘటనపై విచారణ చేపట్టారు. విజయవాడ నుంచి మంగళగిరికి వస్తుండగా.. అది గమనించిన దుండగులు.. సరైన సమయం చూసి చోరీ చేసినట్లు బాధితుడు పోలీసులకు చెప్పాడు. గుంటూరు జిల్లాలో కొందరు దుండగులు సినిమా రేంజ్‌లో భారీ చోరీకి పాల్పడ్డారు. భారీగా బంగారు నగలతో కూడిన బ్యాగుతో వెళ్తున్న వ్యక్తిని అడ్డగించారు. బైక్‌పై వచ్చిన దుండగులు.. ఆ వ్యక్తిని అడ్డుకుని బెదిరించారు. అనంతరం అతడి వద్ద ఉన్న బ్యాగుతో అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆ వ్యక్తి చేసేదేమీ లేక పోలీసులను ఆశ్రయించాడు. తన వద్ద ఉన్న బంగారు నగల బ్యాగును కొందరు ఎత్తుకుపోయారని మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. ఆ బంగారు నగలు ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకునేందుకు ఆ ప్రాంతం మొత్తం గాలింపు చేపట్టారు. మంగళగిరి మండల కేంద్రంలో శనివారం రాత్రి ఈ భారీ చోరీ చోటు చేసుకుంది. దాదాపుగా 5 కిలోల బంగారు నగలు అపహరణకు గురి కావడం తీవ్ర కలకలం రేపుతోంది. విజయవాడ డీవీఆర్ జ్యువెలరీ షాప్ యజమాని రాము విజయవాడ నుంచి గుంటూరు జిల్లాలోని మంగళగిరికి శనివారం రాత్రి బయల్దేరాడు. అయితే మంగళగిరి మండలం ఆత్మకూరు అండర్ పాస్ వద్దకు రాగానే ఈ చోరీ జరిగింది. అంతకుముందు నుంచే రామును బైక్‌పై ఫాలో అయిన ఇద్దరు దుండగులు.. అతడిని బెదిరించారు. చంపేస్తామని బెదిరించిన ఆ దుండగులు.. రాము వద్ద ఉన్న బంగారు ఆభరణాల బ్యాగును తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భయంతో వణికిపోయిన రాము.. హుటాహుటిన మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన దొంగతనం గురించి వివరించి ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే శనివారం అర్ధరాత్రి.. ఆ బంగారం దొంగలను పట్టుకునేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. చోరీ జరిగిన ఆత్మకూర్ అండర్ పాస్ పరిసర ప్రాంతాలను ముమ్మరంగా గాలించారు. అయినా దొంగల జాడ తెలియకపోవడంతో కేసు నమోదు చేసుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు.. ఈ ఘటనపై విచారణ చేపట్టారు. అయితే తన వద్ద ఉన్న బ్యాగులో 4.900 కిలోల బంగారు ఆభరణాలు ఉన్నాయని.. డీవీఆర్ జ్యువెలరీ షాప్ ఓనర్ రాము ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.4 కోట్లకుపైనే ఉంటుందని పోలీసులకు వివరించాడు.

# శ్రీశైలం మల్లన్న భక్తులకు తీపికబురు..



**శివ దీక్షలు చేపట్టి వచ్చే వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాంబారన్నం, పెరుగన్నం, రాత్రికి ఉప్మా వడ్డించేలా శ్రీశైలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే కంపార్ట్‌మెంట్లలోని భక్తులకు అల్పాహార ప్రసాదంగా పులిహోర, పొంగళి, పెరుగన్నం, సాంబారన్నం,జీరా అన్నం, టమాటబాత్ వడ్డిస్తారు. మంచినీరు, చిన్న పిల్లలకు పాలు అందించేలా ఏర్పాట్లు చేశారు.**

మహాశివరాత్రికి శ్రీశైలం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు జరనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను చూడటానికి భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల కోసం శ్రీశైలం దేవస్థానం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఉచితంగా లడ్డూను అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. 50 గ్రాముల బరువుండే లడ్డూలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం 4 లక్షల లడ్డూలను సిద్ధం చేస్తున్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకూ శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అధికారులు తరలి రానున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటుగా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ నేపథ్యంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శ్రీశైలం దేవస్థానం అన్నిరకాల ఏర్పాట్లు చేస్తోంది.

అందులో భాగంగా భక్తుల ఆకలి తీర్చేందుకు అన్న ప్రసాదం పంపిణీ చేయనుంది. అన్నపూర్ణ భవన్‌లోని హాల్-1, హాల్-2లలో శివ భక్తులకు, సాధారణ భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేయనున్నారు. మూడో నంబర్ హాలులో పోలీసులకు, నాలుగు, ఐదో నంబర్ హాళ్లల్లో కళాకారులు, వీఐపీలకు భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 వరకు అన్న ప్రసాదం పంపిణీ జరగనుంది. అలాగే సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి పది గంటల వరకూ అన్న ప్రసాదం అందజేస్తారు.

భక్తులకు అందించే అన్న ప్రసాదంలో సాంబారన్నం, పెరుగన్నంతో పాటుగా ఒక స్వీటు ఉండనుంది. శివ దీక్షలు చేపట్టి వచ్చే వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సాంబారన్నం, పెరుగన్నం, రాత్రికి ఉప్మా వడ్డించేలా శ్రీశైలం దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే కంపార్ట్‌మెంట్లలోని భక్తులకు అల్పాహార ప్రసాదంగా పులిహోర, పొంగళి, పెరుగన్నం, సాంబారన్నం,జీరా అన్నం, టమాటబాత్ వడ్డిస్తారు. మంచినీరు, చిన్న పిల్లలకు పాలు అందించేలా ఏర్పాట్లు చేశారు. మరోవైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తుడికి ఉచితంగా ఒక లడ్డూ అందించాలని ఇటీవల ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆదేశం మేరకు శ్రీశైలం దేవస్థానం చర్యలు ప్రారంభించింది. ప్రతి భక్తుడికి 50 గ్రాముల బరువుండే లడ్డూను ఉచితంగా ఇవ్వనున్నారు. ఇందుకోసం మొత్తం 4 లక్షల లడ్డూలు తయారు చేస్తున్నారు. ఫిబ్రవరి 24 నుంచి 27వ తేదీ వరకు భక్తులకు ఉచితంగా లడ్డూలు అందజేస్తారు.

మరోవైపు లడ్డూ ప్రసాదాల తయారీని శనివారం ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలోని పోటులో లడ్డూల తయారీకి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. బ్రహ్మోత్సవాల కోసం మొత్తం 35 లక్షల లడ్డూలను తయారు చేయనున్నారు. రోజుకు 2 లక్షల నుంచి 4 లక్షల లడ్డూలు తయారు చేయనున్నారు. 100 గ్రాముల లడ్డూ రూ.20 చొప్పున కౌంటర్ల ద్వారా విక్రయిస్తారు. లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని తగ్గించడానికి ప్రైవేట్ సత్రాల వద్ద కూడా లడ్డూ విక్రయాలు జరపాలని దేవస్థానం నిర్ణయించింది.

ఉదయం న్యూస్


# అస్సాంలో అల్లు అర్జున్ ఫ్యామిలీ.. వెకేషన్‌లో సందడి



అల్లు అర్జున్ ప్రస్తుతం తన ఫ్యామిలీతో కలిసి చిల్ అవుతున్నాడు. ఫ్యామిలీ మొత్తాన్ని తీసుకుని అస్సోంలోని అటవీ అందాల్ని చూస్తున్నాడు. అక్కడి జాతీయ పార్కులో సంచరిస్తున్నాడు. మామూలుగా అయితే బన్నీ ఇంటర్నేషనల్‌గా వెకేషన్స్ వేస్తుంటాడు. ఫారిన్ కంట్రీస్‌కే వెళ్తుంటాడు. కానీ ఇప్పుడు ఉన్న కేసుల దృష్ట్యా దేశం దాటి బయటకు వెళ్లలేని పరిస్థితి. అందుకే ఇలా అస్సోంలో తిరిగేస్తున్నాడు.

అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2 మేనియా నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. పుష్ప రాజ్ గెటప్‌ను తీసేశాడు. లుక్ మార్చేశాడు. బన్నీ చాలా రోజుల తరువాత కొత్తగా కనిపించాడు. ఇన్నేళ్లు ఫుల్లుగా గడ్డంతో కనిపించేవాడు. ఇప్పుడు చాలా యంగ్‌గా అనిపిస్తున్నాడు. ఇక బన్నీ పుష్ప 2 అంటూ రెండు, మూడేళ్లు ఫ్యామిలీకి అంతగా టైం ఇవ్వలేకపోయాడు. ఇక ఇప్పుడు కొత్త సినిమా ప్రారంభానికి కాస్త గ్యాప్ దొరికింది. ఈ టైంని ఫుల్లుగా ఫ్యామిలీకే కేటాయించాడు బన్నీ. ప్రస్తుతం బన్నీ ఫ్యామిలీ ఎంజాయ్ చేస్తోంది. అల్లు అర్జున్ మామూలుగా అయితే వెకేషన్ విదేశాలకు వెళ్తుంటాడు. కానీ బన్నీ మీద ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తోంది. బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఇప్పుడు విదేశాలకు వెళ్లాలంటే పర్మిషన్ రావడం కష్టం. అందుకే ఇలా ఇండియాలోని ప్రకృతిని ఆస్వాధిస్తున్నాడనిపిస్తోంది. అస్సాంలోని నేషనల్ పార్కులో బన్నీ ఫ్యామిలీ సందడి చేస్తోంది. నమేరి నేషనల్ పార్కులో ఉన్నట్టుగా అల్లు స్నేహా రెడ్డి లొకేషన్ పెట్టింది.

ప్రస్తుతం అర్హ, అయాన్, బన్నీ, స్నేహా రెడ్డి ఈ అస్సాం వెకేషన్‌ను బాగానే ఎంజాయ్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఇక త్రివిక్రమ్ ప్రాజెక్ట్ మీద ఇంత వరకు క్లారిటీ అయితే రాదు. త్రివిక్రమ్ ఇంకా కథను వండే పనిలోనే ఉన్నాడని సమాచారం. ఇంకా టైం తీసుకునేలా ఉన్నాడని బన్నీ మరో ప్రాజెక్ట్ మీదకు వెళ్తున్నాడని అంటున్నారు. అట్లీతో కథా చర్చలు కూడా పూర్తయ్యాయ్ అని, అట్లీతోనూ మూవీ వెంటనే ఉంటుందని అంటున్నారు. మరి త్రివిక్రమ్ బన్నీ ప్రాజెక్ట్ ఉంటుందా? కాస్త వాయిదా వేస్తారా? లేదంటే సమ్మర్‌లోపే స్టార్ట్ చేస్తారా? అన్నది చూడాలి. ఈ మూవీని సితారా బ్యానర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో నాగవంశీ కొంచెం లీక్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇంత వరకు ఇండియాలో టచ్ చేయని జానర్, పాయింట్‌తో త్రివిక్రమ్ వస్తున్నాడని హైప్ పెంచేశాడు. కానీ ఇంత వరకు కథ మాత్రం ముందుకు జరగడం లేదని టాక్.

# సాయిపల్లవికి ముద్దు పెట్టిన అభిమాని



తన అభినయంతో పాటుగా డ్యాన్సులతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తనకంటూ సపరేట్ గా ఫాలోయింగ్ ఏర్పరచుకుంది. 'అమరన్' 'తండేల్' వంటి బ్యాక్ టూ బ్యాక్ బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ ఖుషీ అవుతున్న పల్లవి.. ఇప్పుడు బాలీవుడ్ లో ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది. తాజాగా ఆమె చేతిని ఓ లేడీ ఫ్యాన్ కిస్ చేస్తున్న వీడియో ఇంటర్నెట్ లో వైరల్ అవుతోంది.

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. స్టార్ హీరోలతో ఈక్వల్ గా ఆమెకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సుకుమార్ లాంటి అగ్ర దర్శకుడే స్వయంగా 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ ఇచ్చారంటేనే, జనాల్లో ఆమెకున్న క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. చేసింది తక్కువ సినిమాలే అయినా.. వాటితోనే ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకుంది. కేవలం పల్లవి కోసమే సినిమాకి వెళ్లే ఆడియన్స్ చాలామందే ఉన్నారు. అయితే ఇప్పుడు ఓ అభిమాని ఆమెకు 'బాషా' రేంజ్ లో ఎలివేషన్ ఇస్తూ క్రియేట్ చేసిన ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది.

చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అక్కినేని నాగ చైతన్యకు జోడీగా కనిపించింది. బుజ్జి తల్లి అనే పాత్రలో అద్భుతమైన నటన కనబరిచింది. ఫిబ్రవరి 7వ తేదీన విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా నిర్వహించిన ఈవెంట్స్ లో సాయి పల్లవి సందడి చేసింది. రిలీజ్ కు ముందు తండేల్ జాతర ఈవెంట్ లో సాయి పల్లవి చెయ్యిని ఓ మహిళా అభిమాని ముద్దు పెట్టుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ఓ అమ్మాయి 'తండేల్' ఈవెంట్ లో సాయి పల్లవికి షేక్ హ్యాండ్ ఇచ్చి, వెంటనే కిస్ చేసింది. 'బాషా' సినిమాలో ఆటో డ్రైవర్ మాణిక్యం ఇంటర్వెల్ లో మాణిక్ బాషాగా మారిన సమయంలో, తన అనుచరులు అంతా వచ్చి సూపర్ స్టార్ రజనీకాంత్ చేతిని ముద్దు పెట్టుకుంటారు. ఆ సీన్ తో ఇప్పుడు సాయి పల్లవి క్లిప్ ని కంపేర్ చేస్తూ, ఓ నెటిజన్ వీడియో పోస్ట్ చేసాడు. సినిమాల విషయానికొస్తే, సెలెక్టివ్ గా స్క్రిప్ట్స్ ఎంచుకుంటూ వస్తోన్న సాయి పల్లవి.. గత మూడేళ్ళలో నాలుగు చిత్రాల్లో నటించింది. 'గార్గి' వంటి విమెన్ సెంట్రిక్ మూవీతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. గతేడాది 'అమరన్' చిత్రంతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీంతో 300 కోట్ల క్లబ్ హీరోయిన్ల లిస్టులో చేరిపోయింది.

# మరీ అంత ఇష్టమా?..



రామ్ చరణ్‌కి ఓ చెక్ షర్ట్ ఉంది. గత పదేళ్లుగా ఆ షర్ట్‌ను వాడిందే వాడుతున్నాడు. చాలా సందర్భాల్లో అదే షర్ట్ మీద రామ్ చరణ్ ఉన్న ఫోటోలు బయటకు వచ్చాయి. రీసెంట్ బుచ్చిబాబు సానాతో కూడా అదే షర్టులో కనిపించాడు. అసలు ఏంటన్నా.. ఆ షర్ట్ అంటే నీకు ఎందుకంత ప్రేమ అంటూ మెగా ఫ్యాన్స్ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు. నచ్చితే బాయ్స్ ఇలానే రిపీట్ చేస్తుంటారని మీమ్స్ వేస్తున్నారు.

రామ్ చరణ్ ప్రస్తుతం నెట్టింట్లో బాగా ట్రెండ్ అవుతున్నాడు. ఈ క్రమంలో బుచ్చిబాబుకి రామ్ చరణ్ బర్త్ డే విషెస్ చెబుతూ ఓ ఫోటోను వదిలాడు. ఆ ఫోటోలని షర్ట్‌ని చూసిన వారంతా ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. ఏంటన్నా.. నువ్వు కూడా మా మిడిల్ క్లాస్ అబ్బాయిల్లా ప్రవర్తిస్తున్నావ్.. ఎందుకు ఎప్పుడూ ఇదే షర్ట్ వేసుకుంటున్నావ్.. నీకు ఈ షర్ట్ అంటే అంత ఇష్టమా? అంటూ కామెంట్లు పెడుతున్నారు.

రామ్ చరణ్ చెక్ షర్ట్స్ మీద ఫన్నీగా మీమ్స్ క్రియేట్ చేస్తుంటారన్న సంగతి తెలిసిందే. 2016 నుంచి ఇదే షర్ట్‌ని మార్చి మార్చి వేసుకుంటున్నాడు. ఆర్ఆర్ఆర్ ప్రమోషన్స్‌లోనూ ఇదే షర్ట్‌ని వేసుకున్నాడు. ఎన్నికల టైంలో పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లినప్పుడు పిఠాపురంలోనూ ఇదే షర్ట్‌తో కనిపించాడు. ఇక ఇప్పుడు కూడా ఇదే షర్ట్‌తో కనిపించాడు. దీంతో ఫ్యాన్స్ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. బాయ్స్‌కి ఓ షర్ట్ నచ్చితే.. చినిగే వరకు వేసుకుంటూనే ఉంటారు అంటూ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇదేదో చాలా కలిసి వచ్చిన షర్టులా ఉంది.. సెంటిమెంట్ అనుకుంటా.. అందుకే ఇన్ని సార్లు వాడేస్తున్నాడని కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్ చిన్న వెకేషన్‌లో ఉన్నట్టుగా తెలుస్తోంది. ఫిబ్రవరి మొదటి రెండు వారాలు అయితే షూటింగ్ అంటూ ఫుల్ బిజీగా ఉన్నాడు. జ్వరం వచ్చినా కూడా రామ్ చరణ్ షూటింగ్‌కు అంతరాయం కలిగించలేదని సమాచారం.

# ఓవైపు గీతా, మరోవైపు సితార..



కోలీవుడ్ బ్రదర్స్ సూర్య, కార్తీలకు టాలీవుడ్ లో మంచి ఫాలోయింగ్ ఉంది. 'గజిని', 'యముడు' సిరీస్, 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' 'ఆకాశం నీ హద్దురా' వంటి చిత్రాలతో సూర్య తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. తెలుగులో స్ట్రెయిట్ సినిమా చేయాలనే తన మనసులోని కోరికను బయట పెట్టాడు. మంచి కథ దొరికితే తెలుగులో ఎంట్రీ ఇస్తానని చాలా సార్లు చెప్పాడు. 'కంగువ' ప్రమోషన్స్ లోనూ ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే ఇన్నాళ్లకు సూర్య తెలుగులో రెండు ప్రాజెక్ట్స్ కమిట్ అయినట్లుగా టాక్ వినిపిస్తోంది.

తెలుగులో మంచి క్రేజ్ ఉన్న తమిళ హీరోలలో సూర్య ఒకడు. డబ్బింగ్ చిత్రాలతో తనకంటూ సపరేట్ మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. ఆయన్ను 'టాలీవుడ్ దత్తపుత్రుడు' అని పిలుచుకుంటుంటారు. అందుకే స్ట్రెయిట్ తెలుగు మూవీ చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నాడు. భారీ రెమ్యునరేషన్ ఇచ్చి వందల కోట్ల బడ్జెట్ ఖర్చు చేయడానికి మన నిర్మాతలు కూడా రెడీగా ఉన్నారు. చాలా ఏళ్లుగా స్క్రిప్టులు వింటున్నారు కానీ, సరైన కథ కుదరడం లేదు. అయితే ఇన్నాళ్లకు ఓ రెండు స్టోరీలు సెట్ అయినట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి.

సూర్యతో సినిమా చేయడానికి స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. గీతా ఆర్ట్స్ లో బోయపాటి శ్రీనుకి ఇచ్చిన అడ్వాన్స్ అలానే ఉండటంతో, సూర్యతో ప్రాజెక్ట్ సెట్ చేయాలని ట్రై చేసారు. బోయపాటి చెన్నై వెళ్లి స్టోరీ లైన్ కూడా వినిపించారు. దర్శక హీరోలిద్దరూ పలు సందర్భాల్లో ఒకే వేదిక మీద కనిపించడంతో.. సినిమా ఫిక్స్ అయినట్లేనని అంతా భావించారు. కానీ ఎందుకనో ఈ కాంబినేషన్ కుదరలేదు. అయితే ఇప్పుడు చందూ మొండేటి – సూర్య కాంబో కోసం అల్లు అరవింద్ చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది.

'కార్తికేయ 2' వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత, గీతా ఆర్ట్స్ బ్యానర్ లో సినిమా చేయడానికి డైరెక్టర్ చందూ కమిట్ అయ్యారు. రామ్ చరణ్, సూర్య వంటి స్టార్ హీరోలకు కథలు రెడీ చేసారు. ఆల్రెడీ చెర్రీకి ఓ స్టోరీ కూడా వినిపించారు. ఆ తర్వాత సూర్యకు కూడా రెండు ఐడియాలు చెప్పారు. వాటిల్లో ఒకటి హీరోకి నచ్చింది. కానీ చివరకు 'తండేల్' స్క్రిప్టు దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. అక్కినేని నాగ చైతన్యతో తీసిన ఈ చిత్రం.. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఘన విజయం సాధించింది. దీంతో చందు మొండేటి నెక్స్ట్ సినిమా ఏంటనే చర్చ మొదలైంది.

ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం, చందూ రీసెంట్ గా హీరో సూర్యను కలిశాడు. అతడితో కథా చర్చలు ప్రారంభించాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే అల్లు అరవింద్ సమర్పణలో ఈ కాంబో సెట్స్ మీదకు వెళ్తుంది. అయితే చందూ మొండేటి లైనప్ లో 'కార్తికేయ 3' మూవీ కూడా ఉంది. 'కార్తికేయ 2' అప్పుడే దీనికి కొనసాగింపుగా మూవీ ఉంటుందని ప్రకటించారు. కానీ దర్శకుడు ముందుగా సూర్య సినిమాపైనే వర్క్ చేయాలని ఫిక్స్ అయ్యాడట. ఆ తర్వాతే హీరో నిఖిల్ సిద్దార్థ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని వార్తలు వస్తున్నాయి.

ఇదంటుంచితే, సూర్యతో సినిమా చేయడానికి సితార ఎంటర్టైన్మెంట్స్ నాగవంశీ కూడా ట్రై చేస్తున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో ప్రాజెక్ట్ సెట్ చేయాలని చూస్తున్నారు. 'తొలి ప్రేమ', 'సార్', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకీ.. సూర్యకు లైన్ నచ్చిందని, మారుతి కారు ఇండియాకి ఎలా వచ్చిందనే డిఫెరెంట్ కాన్సెప్ట్‌తో ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# శివమణిని మించిపోయేలా ఉన్నాడే!



నటసింహం నందమూరి బాలకృష్ణ తన కెరీర్ లో ఎన్నడూ లేనంత ఫుల్ ఫామ్ లో ఉన్నాడు. 'అఖండ' సినిమాతో సక్సెస్ ట్రాక్ ఎక్కిన ఈ సూపర్ సీనియర్ హీరో.. అక్కడి నుంచి వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు బసవతారం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు ఎమ్మెల్యేగా హిందూపూర్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తాజాగా తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన ఈవెంట్ కోసం తనవంతు సపోర్ట్ చేసారు. పాట పాడటమే కాదు, డ్రమ్స్ కూడా వాయించి ఫ్యాన్స్ ను ఉత్సాహ పరిచారు.

బాలయ్యకు తొడలు కొట్టడమే కాదు.. డ్రమ్స్ వాయించడం కూడా వచ్చని అంటున్నారు నందమూరి ఫ్యాన్స్. తలసేమియా బాధితులకు సహాయం అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలీవుడ్ సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.థమన్ కన్సర్ట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. 'యుఫోరియా' పేరుతో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం సాయంత్రం ఈ మ్యూజికల్ నైట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలయ్య డ్రమ్స్ వాయించి ఆడియన్స్ ను అలరించారు.

యూఫోరియా మ్యూజికల్ ఈవెంట్ లో ప్రముఖ డ్రమ్మర్ శివమణి డ్రమ్స్ వాయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ సమయంలో స్టేజ్ మీదకు వెళ్లిన బాలకృష్ణ.. శివమణితో కలిసి ఇన్స్ట్రుమెంట్స్ వాయించాడు. ప్రొఫెషనల్ వాయిద్యకారుడిలా బాలయ్య డ్రమ్స్ ప్లే చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూసి నందమూరి అభిమానులు మురిసిపోతున్నారు. బాలయ్యకు సినిమాల్లో యాక్టింగ్ చేయడమే కాదు, మ్యూజిక్ కొట్టడం కూడా వచ్చని కామెంట్స్ చేస్తున్నారు. శివమణిని మించిపోయేలా డ్రమ్స్ వాయించాడని పోస్టులు పెడుతున్నారు. యాంటీ ఫ్యాన్స్ మాత్రం ఎప్పటిలాగే దీనిపై సెటైర్లు వేస్తున్నారు.

పద్మభూషణ్ అవార్డు వచ్చిన తరువాత మొదటిసారిగా బాలకృష్ణ విజయవాడకు రావడంతో, అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఇక ఫ్యాన్స్ ను ఉత్సాహ పరచడానికి బాలకృష్ణ తన స్టైల్ లో మైక్ అందుకొని, పాట పాడటానికి స్టేజ్ ఎక్కారు. 'మామా ఏక్ పెగ్ లా' పాట పాడమంటావా? అంటూ అక్కడున్న వారిని నవ్వించారు. చివరకు 'వీర సింహా రెడ్డి' చిత్రంలోని 'సుగుణా సుందరి' అనే సాంగ్ ను ఫీమేల్ సింగర్ తో కలిసి ఆలపించారు.

ఇకపోతే ఇండస్ట్రీలో 50 ఏళ్ళ సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న బాలయ్య.. 60 ఏళ్లకు పైబడిన వయసులోనూ రెట్టింపు ఎనర్జీతో పని చేస్తున్నారు. ఒక సినిమా షూటింగ్ జరుగుతుండగానే ఇంకో చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకొస్తున్నారు. 'అఖండ' 'వీర సింహా రెడ్డి' 'భగవంత్ కేసరి' హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలకృష్ణ.. మొన్న సంక్రాంతికి 'డాకు మహారాజ్' మూవీతో మరో హిట్ కొట్టారు. ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2: తాండవం' సినిమాలో నటిస్తున్నారు. ఇది 'అఖండ' చిత్రానికి సీక్వెల్. దసరా పండక్కి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని తర్వాత గోపీచంద్ మలినేని డైరెక్షన్ లో మరో మూవీ చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం.

# ఫస్ట్ టైమ్ లైవ్‌లో సినిమా షూటింగ్



సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటిస్తున్న సినిమా 'మజాకా'. రావు రమేష్, అన్షు మరో జోడీగా కనిపించనున్నారు. త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మహా శివరాత్రి స్పెషల్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆల్రెడీ ప్రమోషనల్ కంటెంట్ తో సందడి చేస్తున్న ఈ మూవీ ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో, ఓ వినూత్నమైన ఐడియాతో పబ్లిసిటీ చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

'ఊరి పేరు భైరవకోన' సినిమాతో సక్సెస్ ట్రాక్ ఎక్కిన టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. 'మజాకా' మూవీతో ఆడియన్స్ ను అలరించడానికి రెడీ అవుతున్నారు. ఇది అతని కెరీర్ లో ల్యాండ్ మార్క్ 30వ సినిమా. 'ధమాకా' ఫేమ్ త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ బాగానే ఆకట్టుకుంది. మరో పది రోజుల్లో సినిమా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ చిత్రాన్ని మరింతగా జనాల్లోకి తీసుకెళ్లడానికి చిత్ర యూనిట్ ఓ యునిక్ ఐడియాతో వస్తున్నారు.

తొలిసారిగా సినిమా షూటింగ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేయడానికి 'మజాకా' టీమ్ ప్లాన్ చేసింది. 'రావులమ్మ' అనే సాంగ్ షూటింగ్ ను లైవ్ లో చూపిస్తామని మేకర్స్ తాజాగా ప్రకటించారు. రేపు సోమవారం ఉదయం 11.30 గంటల నుంచి షూటింగ్ ప్రత్యక్ష ప్రసారం అవుతుందని తెలిపారు. అలానే చిత్ర బృందంతో చిట్ చాట్ ఉంటుందని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. హీరో సందీప్ కిషన్ తో సహా మిగతా ప్రధాన నటీనటులు, టెక్నిషియన్స్ ఈ షూట్ లో పాల్గొంటారని తెలుస్తోంది.

ఈ రోజుల్లో సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడానికి దూకుడుగా ప్రచారం చేయాల్సి వస్తోంది. టీజర్, ట్రైలర్, సాంగ్స్ ఎంత బాగున్నా.. సినిమాకి మరింత బజ్ తీసుకురావడానికి మేకర్స్ ఏదైనా కొత్త ప్రమోషనల్ స్ట్రాటజీతో పబ్లిసిటీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెగ్యులర్ ఇంటర్వ్యూలు, ప్రెస్ మీట్స్, ఈవెంట్స్ సరిపోవడం లేదు. అందుకే ఇప్పుడు 'మజాకా' టీమ్ వినూత్న ప్రమోషన్లకు శ్రీకారం చుడుతోంది. సినీ హిస్టరీలోనే ఫస్ట్ టైం సినిమా షూట్ ను లైవ్ లో చూపించబోతున్నారు. మరి ఈ ఐడియా సినిమాకి ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,